తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | బుధవారం 01-5-2024 | పేజీ-12

# పోలింగ్ విధులపై నేటినుంచి శిక్షణ

భూపాలపల్లి,ఏప్రిల్30 : లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ విధులపై మే 1, 2 ,3 తేదీల్లో ట్రైనింగ్ క్లాసులు నిర్వహించనునట్లు జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. రెండో విడత ర్యాండమైజేషన్ పక్రియ నిర్వహణ తదుపరి పీవో, ఏపీవోలకు విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. మే 1, 2న 397 మంది పీఓలు, 425 మంది ఏపీఓలకు, 3న 789 మంది ఓపీవోలకు శిక్షణ ఉంటుందన్నారు. ఉదయం 9 గంటలకు భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మాంటిసోరి ఉన్నత పాఠశాలలో రిపోర్టు చేయాలన్నారు. శిక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలని స్టాఫ్ మేనేజ్?మెంట్ ఆఫీసర్లను ఆయన ఆదేశించారు. అంతకుముందు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ భవేశ్ మిశ్రా 18 దరఖాస్తులను స్వీకరించారు.

## కలెక్టరేట్ ముందు రైతుల ఆందోళన

### ధాన్యంతో వచ్చి నిరసనలు

యాదాద్రి భువనగిరి,ఏప్రిల్30: ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి పంటలు పండిస్తే ప్రభుత్వం కోనుగోలు చేయకపోవడంతో రైతన్నలు ఆగ్రహం చెందారు. కండ్ల ముందే పంటలు పాడవుతున్నా పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన రైతులు రోడ్డుపైనే ధాన్యం పోసి తమ నిరసన తెలిపారు. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో వలిగొండ మండలం రైతులు జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ట్రాక్టర్లలో ధాన్యం తీసుకొచ్చి, రోడ్డుపై పోసి నిరసన(ఈజీసప।సబ టఠజీసనిజీ) తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారం రోజులైనా ధాన్యం కొంటలేరని రాస్తారోకో చేపట్టారు. రైతుల ఆందోళనతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులను బుజ్జగించే ప్రయత్నం చేశారు. కొనుగోళ్లు చేపట్టే వరకు ఆందోళన విరమించమని రైతులు స్పష్టం చేశారు.

## జూబ్లీహిల్స్ రోడ్డు ప్రమాదం కేసు

### మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రాహిల్‌కు హైకోర్టులో ఊరట

హైదరాబాద్,ఏప్రిల్30: జూబ్లీహిల్స్ రోడ్డు ప్రమాదం కేసులో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రాహిల్‌కు హైకోర్టులో ఊరట లభించింది. రాహిల్‌ను రెండు వారాల వాటు అరెస్టు చేయకుండా ధర్మాసనం స్టే విధించింది. గతంలో రాహిల్‌కు హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను సవాల్ చేస్తూ జూబ్లీహిల్స్ పోలీసులు అపీల్‌కు వెళ్లారు. ఈరోజు (మంగళవారం) పోలీసుల పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. రాహిల్ తరపు న్యాయవాది కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రెండు వారాల పాటు రాహిల్‌ను అరెస్టు చేయొద్దంటూ హైకోర్టు ఉ త్తర్వులు జారీ చేసింది. కాగా.. రెండేళ్ల క్రితం జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ చిన్నారి మృతి చెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం అనంతరం నిందితులు అక్కడి నుంచి

మిగతా 2లో..







# రాష్ట్రంపై నిప్పులు కక్కుతున్న భానుడు

## ఎండలకు తోడు ఉక్కపోత

హైదరాబాద్,ఏప్రిల్30: రాష్ట్రం నిప్పుల కొలిమిని తలపిస్తున్నది. భానుడు నిప్పులు కక్కుతున్నాడు. మండే ఎండలకు తోడు ఉక్కపోతకు ప్రజలు ఉ కిరిబికిరి అవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కన్నా దాదాపు ఐదు డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కొద్ది రోజులుగా ప్రమాద హెచ్చరిక స్థాయి 45 డిగ్రీల మారును దాటి ఎండలు మండుతున్నాయి. ఏడు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలంలో రాష్ట్రంలోనే అత్యధికంగా 45.4 డిగ్రీలు నమోదైనట్టు వాతావం-ణశాఖ అధికారులు తెలిపారు. ఈ జిల్లాలోని మాటూరు, తిమ్మాపురంలో 45.1 డిగ్రీలు, నిడమనూరు, కామారెడ్డిగూడెంలో 44.8, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో 45.3 , ములుగు జిల్లా మంగపేటలో 45.3, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లేగొరి మండలం రాగొంలో 45.2, ఖమ్మం జిల్లా చింతకానిలో 45.1, వనపర్తి జిల్లా పాన్గల్‌లో 45.1, జగిత్యాల జిల్లా వెల్గటూరులో 45 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలర్ట్‌ను జారీ చేసిం ది. మహబూబాబాద్,

మిగతా 2లో..

## గేమింగ్ స్థావరంపై దాడి

### 9మంది అరెస్ట్.. 62వేలు స్వాధీనం

హైదరాబాద్,ఏప్రిల్30: హైదరాబాద్ లో గేమింగ్ స్థావరాన్ని మాదాపూర్ ఎస్ఒటి బృందం గుట్టు రట్టు చేసింది. ఖాజాగూడలో లేడి డాన్ మాధవి నిర్వహిస్తున్న గేమింగ్ స్థావరంపై పోలీసులు దాడులు చేశారు. గేమింగ్ ఆడుతున్న 9 మంది అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుండి 62 వేల నగదు, 11 మొబైల్ ఫోన్లు, 5 సెట్స్ ప్లేయింగ్ కార్డ్స్ సీజ్ చేశారు. గేమింగ్ యాక్ట్ కింద

మిగతా 2లో..

# తెలంగాణలో మళ్లీ కెసిఆర్‌దే హవా

## గడపగడపకు ప్రచారంలో జగదీశ్ రెడ్డి

సూర్యాపేట,ఏప్రిల్30 : తెలంగాణలో మళ్లీ కేసీఆర్ హవా మొదలైంది. కేసీఆర్‌తోనే తమకు రక్ష అని ప్రజలు నమ్ముతున్నారని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సూర్యాపేట నియోజ కవర్గంలో ఇంటింటికి ప్రచారానికి జగదీష్ రెడ్డి శ్రీకారం చుట్టారు. సూర్యాపేట రూరల్ మండలం సోలిపేట, సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పలు వార్డులలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. నాలుగేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ కక్షపూరిత వైఖరి, నిర్లక్ష్యం, అవగాహన రాహిత్యంతో


మిగతా 2లో..



# గేమింగ్ స్థావరంపై దాడి

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హైదరాబాద్ లో వ్యాపారస్తులే టా÷-గ్గ÷ట్ చేసుకొని ఆమె గేమింగ్ నడుపుతోంది. వ్యాపారస్తులకు లేడి కిలాడీ వల వేసి గేమింగ్ ఆటలోకి దింపుతుంది. ఉదయం నుండి సాయంత్రం వరకు మూడు ముక్కలాట గేమింగ్ రన్ చేస్తోంది. ఒక్కొక్క ఆట కు వేయి రూపాయలు వసూలు చేయడంతో వ్యాపారస్తులు లక్షలు పోగొట్టుకుంటున్నారు. గేమింగ్ తో పాటు ఆట, పాటతో వ్యాపారస్తులను మత్తులో ముంచుతుందని పోలీసులు వెల్లడించారు.



# జూబ్లీహిల్స్ రోడ్డు ప్రమాదం కేసు

మొదటిపేజీ తరువాయి..

పరారయ్యారు. కారుపై స్టిక్కర్ ఆధారంగా మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు చెందినదిగా గుర్తించిన పోలీసులు.. ప్రమాద సమయంలో కారులో షకీల్ కొడుకు రాహిల్, స్నేహితులు ఆఫ్నాన్, మాజ్ ఉన్నట్లు నిర్ధారించారు. అయితే అనూహ్యంగా కారు తానే నడిపాను అంటూ ఆఫ్నాన్ అనే యువకుడు పోలీసులకు లొంగిపోయాడు. అయితే గతంలో రాహిల్‌ను తప్పించేందుకు కొందరు పోలీసులు ఉన్నతాధికారులు ప్రయత్నం చేసినట్లు కూడా సమాచారం.మరోసారి ఈ కేసును రిఓపెన్ చేసిన పోలీసులు.. బాధితుల నుంచి మళ్లీ వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఈ కేసులో ఏ1గా ఉన్న రాహిల్‌ను ఏప్రిల్ 8న పోలీసులు అరెస్ట్ చేశారు. దీనిపై నిందితుడు హైకోర్టును ఆశ్రయించగా.. రాహిల్‌ను ఈనెల 18 వరకు అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో బెయిల్ రావడంతో రాహిల్ చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యారు. అయితే రాహిల్‌కు బెయిల్ ఇవ్వడంపై పోలీసులు హైకోర్టులో అపీల్‌కు వెళ్లగా.. మరో రెండు వారాల పాటు రాహిల్‌ను అరెస్ట్ చేయవద్దంటూ న్యాయస్థానం మరోసారి ఉత్తర్వులు జారీ చేసింది.

# రాష్ట్రంపై నిప్పులు కక్కుతున్న భానుడు

మొదటిపేజీ తరువాయి..

నిజామాబాద్ సహా పలు జిల్లాల్లో 44.9 డిగ్రీల ఎండ తీవ్రత కొనసాగింది. ఖమ్మం, ములుగు జిల్లాల్లో వడగాలులు వీచినట్టు అధికారులు తెలిపారు. మంగళవారం కూడా ఉష్ణోగ్రతల తీవ్రత కొనసాగుతుందని హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది. దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు తెలంగాణలో నమోదవుతున్నాయి. సోమవారం ఏడు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలు, మరో 26 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నిరుడు ఏప్రిల్‌తో పోలిస్తే 4.5 డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణ శాఖ తెలిపింది. గత ఏప్రిల్ 29న రాష్ట్ర సగటు అత్యధిక ఉష్ణోగ్రత 40.9 డిగ్రీలుగా రికార్డయింది. నిరుడు 11 జిల్లాల్లో 35 డిగ్రీలలోపు, 22 జిల్లాల్లో 35 నుంచి 40 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరికొంత పెరిగే అవకాశం ఉంటుందని, వృద్ధులు, పిల్లలు, వీధి వ్యాపారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## వెంకటేష్ సరసన మీనాక్షి చౌదరి

హీరో వెంకటేష్, డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబోలో రాబోతున్న సినిమా నుంచి ఇంట్రెస్టింగ్ అప్డేట్ తెలుస్తోంది. ఈ సినిమాలో ఒక హీరోయిన్ గా త్రిష నటిస్తుండగా..మరో హీరోయిన్ క్యారెక్టర్ కోసం యంగ్ యాక్ట్రెస్ మీనాక్షి చౌదరిని సెలెక్ట్ చేసుకున్నారట. వెంకీ సరసన మీనాక్షిని కన్ఫర్మ్ చేశారనే టాక్ వినిపిస్తోంది. ఈ ప్రాజెక్ట్ ను ఉగాది రోజున అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఇప్పటికే వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబోలో ఎఫ్ 2, ఎఫ్ 3 సినిమాలు తెరకెక్కాయి. ఇది హ్యాట్రిక్ సినిమా కానుంది. ఈ సినిమాను దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మించనున్నారు. భీమ్స్ మ్యూజిక్ అందిస్తారు. ఎక్స్‌ట్రార్డినరీ ట్రైయాంగిల్ క్రైమ్ ఎంటర్ టైన్ మెంట్ ఈ సినిమా రూపొందిస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. త్వరలోనే ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్లనుంది.



# తెలంగాణలో మళ్లీ కెసిఆర్‌దే హవా

మొదటిపేజీ తరువాయి..

తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలే మాకు వివరిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు తోడు దొంగలే అని, వారి రాద్ధాంతాలను ప్రజలు గమించారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ లోపాయకారీ ఒప్పందాలు ఒక్కొక్కొటిగా బహిర్గతమైతున్నాయని వివరించారు. బీజేపీ ముస్లిం రిజర్వేషన్ల రద్దు పేరుతో మొత్తం రిజర్వేషన్ల రద్దుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. ÷రిళిటీసుల డ్రామాతో మోదీతో రేవంత్ లోపాయికారీ ఒప్పందం బయటపడిందన్నారు. ఆ ఒప్పందంలో భాగమే రేవంత్ కి నోటీసుల డ్రామాలు అనీ ఆరోపించారు. బీజేపీకి రేవంత్‌తో ఒప్పందం లేకుంటే కవితను అరెస్ట్ చేసినట్లు అరెస్ట్ చేయాలి డిమాండ్ చేశారు. ఆరు రోజుల కేసీఆర్ పర్యటనతో వార్ వన్ సైడే అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత రాష్ట్ర పరిస్థితుల్లో మార్పు తథ్యం అన్నారు.



# మే 10న "బ్రహ్మాచారి" విడుదల

వేసవి సెలవులు ఉండే సమ్మర్ సీజన్ రిలీజ్ కు చిన్న సినిమాలు క్యూ కడుతున్నాయి. ఈ క్రమంలో "బ్రహ్మాచారి" సినిమా మే 10 థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. పలు షార్ట్ ఫిలింస్ తో ఫేమ్ అయిన మల్లేశం ఈ సినిమాలో హీరోగా నటిస్తున్నారు. అద్వితీయ ఎంటర్‌టైనర్స్ బ్యానర్‌పై రాంభూపాల్ రెడ్డి నిర్మాతగా వ్యవహరిస్తుండగా..నర్సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. "బ్రహ్మాచారి" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.." ఏజ్ బార్ అవుతున్నా పెళ్లి కాని యువకులను సరదాగా పెళ్లి కాని ప్రసాద్ అని పిలుస్తుంటాం. మన సమాజంలో ప్రస్తుతం పెళ్లి కాని ప్రసాద్ లు ఎక్కువవుతున్నారు. సరైన ఉద్యోగం లేకపోవడం, ఆర్థిక పరిస్థితులు బాగాలేక వారికి పెళ్లిల్లు కావడం లేదు. ఇలాంటి ఓ యువకుడి కథే "బ్రహ్మాచారి". దర్శకుడు ఈ కథ చెప్పినప్పుడు నేను సమాజంలో చూసిన ఎంతోమంది వ్యక్తులు, సందర్భాలు గుర్తొచ్చాయి. సినిమా అంతా సహజంగా ఉంటూ ఆకట్టుకుంటుంది. ఈ చిత్రాన్ని మే 10న నాలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నాం." అని అన్నారు.



# హరి హర వీరమల్లు నుంచి క్రిష్ ఔట్

పవన్ కల్యాణ్ నటిస్తున్న హరి హర వీరమల్లు సినిమా నుంచి డైరెక్టర్ క్రిష్ తప్పుకున్నట్లు తెలుస్తోంది. ఆరేళ్లుగా సాగుతున్న ఈ సినిమా షూటింగ్ తో విసిగిపోయిన క్రిష్ ప్రాజెక్ట్ నుంచి బయటకు వచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. ఈ రూమర్స్ కు ఊతమిచ్చేలా తాజాగా హరి హర వీరమల్లు టీజర్ అప్డేట్ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ లో దర్శకుడి పేరు లేదు. పవన్ కల్యాణ్ ఇన్ అండ్ యాస్ అంటూ ప్రొడక్షన్ పేరు, నిర్మాత పేరు మాత్రమే పోస్టర్ లో వేశారు. డైరెక్టర్ క్రిష్ పేరు తొలగించారు. దీంతో పవన్ సినిమాను క్రిష్ వదిలేశాడనే వదంతులకు బలం చేకూరుతోంది. హరి హర వీరమల్లు సినిమాను మొదలుపెట్టిన క్రిష్..అది వదిలేసి వకీల్ సాబ్, ఉస్తాద్ భగత్ సింగ్, ఓజీ వంటి సినిమాల షూటింగ్స్ చేస్తూ వస్తున్నాడు. హరి హరకు మాత్రం డేట్స్ ఇవ్వడం లేదు. పవన్ షూటింగ్ చేయకున్నా క్రిష్ ఓపికగా ప్రాజెక్ట్ తో ట్రావెల్ చేశాడు. ఇటీవలే అనుష్కతో ఓ లేడీ ఓరియెంటెడ్ మూవీ బిగిన్ చేశాడు. క్రిష్ విసిగిపోయి హరి హర వదిలేశాడని అనుకోవచ్చు.

## శేష జీవితాన్ని కుటుంబ
# సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి: జిల్లా ఎస్పీ



**మహబూబ్ నగర్ ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి బ్యూరో )** పదవీ విరమణ పొందిన ఉద్యోగస్తులు తమ శేష జీవితాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో పనిచేసి మంగళ వారం పదవీ విరమణ పొందుతున్న నలుగురు ఉద్యోగులను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ సన్మానించారు. పదవి విరమణ పొందిన వారిలో ఎస్ఐ, రెహమాన్, 1983 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 41 సంవత్సరాల సర్వీస్ చేయగా వి.వేణు, ఎ ఎస్ఐ 1984 లో బ్యాచ్ కానిస్టేబుల్ గా ఎంపికై 40 సంవత్సరాల సర్విస్ చేశారు. ఎఎస్ఐ నగేష్ నాథ్, 1989 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 35 సంవత్సరాల పాటు సర్వీస్లోకొనసాగారు. హెడ్ కానిస్టేబుల్ నారాయణ రెడ్డి 1991 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 33 సంవత్సరాలు పోలీసు శాఖ లో తమ అమూల్యమైన సేవలు అందించి పదవి విరమణ గావించారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ వారిని పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగణాంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయని, పదవి విరమణ పొందుతున్న నలుగురు ఉద్యోగులను పోలీసు శాఖలో కానిస్టేబుల్ గా, హెడ్ కానిస్టేబుల్ గా, ఏ.ఎస్.ఐగా, ఎస్.ఐగా పదోన్నతి పొంది సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించడం మరువలేమని, పోలీస్ శాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వర్తించి, ప్రజా రక్షణ కోసం వీరు పోలీస్ శాఖకు చేసిన సేవలు ఎంతో అభినందనీయమని ఎస్పీ అన్నారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి డ్యూటీలు చేసినారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మీకు ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రాములు, డి.సి.ఆర్.బి డి.ఎస్.పి రమణారెడ్డి, ఏవో రుక్మిణి భాయ్, ఎస్.పి సిసి రామ్ రెడ్డి మరియు జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలను సాధించిన
# విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ జి రవి నాయక్



**మహబూబ్ నగర్ ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి బ్యూరో )**10 జిపిఏ సాధించిన వెన్నాచేడ్ మోడల్ స్కూల్ విద్యార్థిని పల్లవిని మరియు ఉపాధ్యాయ బృందాన్ని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అభినందించినారు. మంగళ వారం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మహబూబ్ నగర్ జిల్లా 89.45 శాతం ఉత్తీర్ణత సాధించింది. ఈ ఫలితాల పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేసిన జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి అభినందించారు. జిల్లాలో మొత్తం 84 పాఠశాలలు 100% ఫలితాలను సాధించాయి ఇందులో 18 ప్రభుత్వ పాఠశాలలు 100% ఫలితాలను సాధించాయి. జిల్లా లో 182 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారు మోడల్ స్కూల్ విద్యార్థిని పల్లవి 10 జిపిఏ సాధించింది. కేజీబీవీ పాఠశాలల్లో ఐదు కేజీబీవీలు 100% ఉత్తీర్ణత సాధించాయి. 10 జిపిఎ సాధించిన పల్లవి 9.8 జిపిఎ సాధించిన లలితలను ప్రభుత్వ ఉన్నత పాఠశాల షాషాబ్ గుట్ట విద్యార్థిని స్వాతిక, జడ్పిహెచ్ఎస్ జడ్చర్ల విద్యార్థిని జబ ఫిర్దౌస్ లను జిల్లా విద్యాశాఖ అధికారి అభినందించారు. వెన్నచేడ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల సహాయ సంచాలకులు కమలాకర్, సీఎంఓ బాలు యాదవ్ బైకానీ ఏయంఒ దూకుడు శ్రీనివాస్, ఎంఈఓ వెంకటయ్య ఎంఈఓ మంజుల దేవి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కొండలరావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సేవియా నాయక్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అందరిలో సేవా భావం పెరగాలి



**మహబూబ్ నగర్ ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి బ్యూరో )** అందరిలో సేవా భావం పెరగాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రాఫిట్ షూ షాపు వారి ఆధ్వర్యంలో మంగళ వారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రాఫిట్ షూ షాపు వారి సౌజన్యంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాఫిట్ షూ షాపు మేనేజర్ విజయ్, సూరి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# బావోజీ జాతర మొత్తం ఆదాయం రూ.47,53,578



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్30:**నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో గిరిజనుల ఆరాధ్యదైవం బావోజీ జాతర హుండీ లెక్కింపు మంగళవారంతో పూర్తయింది. నాలుగు రోజుల పాటు జరిగే బావోజీ జాతరకు వచ్చిన భక్తులు సమర్పించిన సొమ్మును దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు లెక్కించారు. రూ. 20,30,851, హనుమాన్ హుండీ రూ. 1,46,063 కాళికాదేవి హుండీ రూ. 14,24,414, మొత్తం రూ. 3,61,0328 పోతుల వేలం రూ. 70,000, థాయ్ బజార్ రూ. 18500, లడ్డూ ప్రసాదం రూ. 20,000 కొబ్బరి చిప్పలు రూ. 15000, కొబ్బరికాయలు రూ. 30,0000, రూ. తెలనిలాస్ రూ. 71,5000. గురు లోకమసంధ్ ప్రభు బావోజీ బ్రహ్మోత్సవం మె-ొత్తం ఆదాయం రూ. 47,53,578 కాగా మిశ్రమ వెండి ఆభరణాలు 1290 గ్రాములు వచ్చినట్లు అధికారి కోమలు వివరించారు.

## సిఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోను
# రికవరీ చేసి బాధితునికి అప్పగింత: సిఐ రాజేందర్ రెడ్డి



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా నర్వ పోలీస్ స్టేషన్ పరిధిలో నర్వకు చెందిన పి ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి సెల్ ఫోన్ ను పోగొట్టుకొని నర్వ పోలీసుల సహాయంతో సిఈఐఆర్ పోర్టల్ లో అప్లై చేయగా నర్వ పోలీసులు ఆధునిక టెక్నాలజీ ఆధారంగా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ ను రికవరి చేసి మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్సై కుర్మయ్య మంగళవారం బాధితునికి మొబైల్ ఫోన్ ను అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ సెల్ ఫోన్ దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్నట్లయితే వారు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి నెంబర్ ను %ఇఇ.ఎవఱతీ.స్త్రశీఙ.ఱఅ% వెబ్సైట్లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపరచాలని అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ ని పట్టుకోవడం జరుగుతుందని కావున ప్రజలు సిఈఐఆర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలని సిఐ తెలియజేశారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీఐ రాజేందర్ రెడ్డి




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి,నర్వ %బా×% కురుమయ్యలు పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నారాయణపేట జిల్లా నర్వ మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన రాంపూర్,లంకాల గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయవలసిన బందోబస్తు సంబంధించిన వివరాలను మరియు అక్కడ కావలసిన అవసరాలను కరెంటు,టాయిలెట్స్,కాంపౌండ్, మంచినీరు మొదలగు సదుపాయాల గురించి అడిగి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని కావున గ్రామాలలో ప్రజలంతా ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉండాలని అల్లర్లు సృష్టించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలంతా సామరస్యంగా ఉండి పోలీసు వారికి సహకరించాలని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్వ ఎస్సై కుర్మయ్య,సెక్రటరీ, గ్రామ అధికారులు పాల్గొన్నారు.

# భారీ మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి



**చిన్నకోడూర్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):**బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్రాంరెడ్డి గెలుపు ఖాయమని బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుజ్జ రాజు అన్నారు. మండల పరిధిలోని రామునిపట్ల లో ఉపాధి కూలీలు వద్ద వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చేసిన బిఆర్ఎస్ పథకాలను వివరిస్తూ చెప్పుతో మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి భారీ మెజార్టీతో గెలిపించలన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలు వెంకట్రాంరెడ్డి గెలుపుకోసంకృషిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెట్టుపల్లి భానుచందర్, గ్రామ శాఖ అధ్యక్షులు పంతం శ్రీనివాస్, పార్టీ నాయకులు కూరపాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట అంటే దేశంలో ఈ రాష్ట్రంలో ఒక ప్రత్యేకత

– సిద్దిపేట అంటే బీఆర్ఎస్ గడ్డ

– బాండ్ పేపర్ బౌన్స్ అయినా కాంగ్రెస్‌కు ఓటుతో శిక్ష వేయాలి

– మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు





**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శివానుభవ మండపంలో మంగళవారం మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మద్దతుగా ఆటో యునియన్ కార్మికుల సమావేశంలో పాల్గొన్నారు మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్బంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ కార్మికులకు ముందస్తుగా మేడే శుభాకాంక్షలు తెలిపారు. సిద్దిపేట అంటే దేశంలో ఈ రాష్ట్రంలో ఒక ప్రత్యేకత ఉంది అన్నారు.సిద్దిపేట అంటే బిఆర్ఎస్ గడ్డ అన్నారు.బాండ్ పేపర్ బౌన్స్ అయినా కాంగ్రెస్ కు ఓటు తో శిక్ష వేయాలన్నారు.కార్మికుల వ్యతిరేక పార్టీ బిజెపి అన్నారు. బిజెపి కార్మికుల హక్కులు కాపాడకుండ ఆదాని అంబానీలకు సహకరిస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వంద రోజుల్లో అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి మళ్ళీ ఓటేస్తే వారి హామీలను ఆమోదించినట్లు అవుతుందన్నారు.మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ని గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి హామీలను అమలు చేపిస్తామన్నారు. రాష్ట్రంలో ఆటో కార్మికుల జీవితాలు కాంగ్రెస్ పాలనలో రోడ్డున పడ్డాయి అన్నారు. 28మంది ఆటో కార్మికులు చనిపోతే రేవంత్ రెడ్డి కనీసం వారి కుటుంబాలను పరామర్శించలేదన్నారు.బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 60రూపాయలు ఉన్న పెట్రోల్ డీజిల్ రెట్లు పెరిగాయి అన్నారు.సిద్దిపేట కు ఏ ముఖం పెట్టుకొని రేవంత్ రెడ్డి వస్తున్నాడని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్ధత తో కరెంటు సరఫరా చేయలేక ఉద్యోగస్తులను షోకాజ్ నోటీసులు, ట్రాన్సఫర్ చేస్తూ, సస్పెండ్ చేస్తూ వేధిస్తున్నారు అన్నారు. కొడంగల్ తీసుకోపోయిన వెటర్నరీ కాలేజ్ నీ సిద్దిపేట కొనసాగిస్తానని హామీ ఇస్తేనే రేవంత్ రెడ్డి సిద్దిపేటలో అడుగు పెట్టాలన్నారు . ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆటో క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు పాల సాయిరాం, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి , ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధి, సమన్యాయం బిజెపితోనే సాధ్యం

– సిద్దిపేట అసెంబ్లీ కన్వీనర్ ఉపేందర్ రావు



**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :**కేంద్రంలో బిజెపి గెలిచి అధికారంలో ఉంటేనే అన్ని వర్గాల అభివృద్ధి, సమన్యాయం సాధ్యమవుతుందని సిద్దిపేట అసెంబ్లీ కన్వీనర్ జాలిగమా ఉపేందర్ రావు అన్నారు. మంగళవారం సిద్దిపేట పట్టణంలోని పలు వార్డులో మెదక్ అభ్యర్థి రఘునందన్ రావుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్ రావ్ మాట్లాడుతూ పదేళ్ల మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నీటి మీద రాతలుగా మారాయని ఎద్దేవా చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను విస్మరిస్తుందని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ప్రజల గుణపాఠం చెప్పడం ఖాయం అన్నారు.మెదక్ లో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఉపేందర్ రావు విజ్ఞప్తి చేశారు. పట్టణ అధ్యక్షుడు కోడూరి నరేష్,బైరి శంకర్ శివకుమార్, తొడుపునూరి వెంకటేశం, భాష శ్రీకాంత్, రాజిరెడ్డి, రాహుల్, సునీల్ పాల్గొన్నారు.

# రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోఘమని

– 100 కిలోల ముత్యాల తలంబ్రాలను అందజేసిన

భద్రాచల దేవస్థాన ఏఈవో శ్రావణ్ కుమార్



**రాయపోల్ ఏప్రిల్ (ప్రజా జ్యోతి)** రామ నామమే ప్రాణంగా నమ్మిన శ్రీరామకోటి భక్త సమాజం, వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజును భద్రాచల దేవస్థాన ఏఈవో శ్రావణ్ కుమార్ గారు మంగళవారం నాడు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా కప్పి ఘనంగా సన్మానించి 100కిలోల ముత్యాల తలబ్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏఈవో శ్రావణ్ గారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి నిర్విరామంగా రామకోటి రామరాజు ప్రతి వ్యక్తిచే రామకోటి లిఖింపజెస్తూ రాముని సేవకే జీవితాన్ని అంకితం చేసి మరో భక్త రామదాసు చరిత్రలో నిలిచాడన్నాడు. గోటి తలంబ్రాల కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అద్భుతంగా నిర్వహించి సీతారాముల కళ్యాణానికి అందించి భద్రాచలంలో స్థానం సంపాదించాడన్నాడు. రామభక్తికీ నిదర్శనం రామకోటి రామరాజు గారే అన్నారు. అందుకే ఆయన భక్తికీ మెచ్చి భద్రాచల దేవస్థానం నుండి 100 కిలోల ముత్యాల తలాంబ్రాలను ఇస్తున్నామన్నారు. ఎ సంస్థకు ఇంతగా ఇవ్వలేదన్నారు. కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని దానికి రామకోటి రామరాజే నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సూపరింటెడ్ శ్రీనివాస్, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను ఘనంగా నిర్వహించండి

**చేర్యాల ప్రజాజ్యోతి :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే ను ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ పిలుపునిచ్చారు. కార్మికులు ఏకతాటిపైకి వచ్చి మెరుగైన పని పరిస్థితులు, న్యాయమైన వేతనాలు, ఇతర కార్మిక హక్కులను డిమాండ్ చేసిన రోజు మే1వ తేదీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే ను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని, ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో కార్మిక సంఘాలు కార్మిక ఉద్యమాల యొక్క విజయాలను జరుపుకోవడానికి, పని పరిస్థితులలో మరింత మెరుగుదల కోసం పిలుపునిచ్చేందుకు కవాతులు, ర్యాలీలు, సభలు, సమావేశాలు కార్యక్రమాలను మేడే సందర్భంగా నిర్వహిస్తాయని తెలిపారు. అనేక రకాల కార్మిక సమస్యలపై నిరసనలు, ప్రదర్శనలకు మేడే ఒక సందర్భమని, వేలాదిమంది కార్మికుల రక్తార్పణంతో జరిగిన కార్మిక ఉద్యమం మరియు కార్మిక సంఘీభావం దినంగా మేడే ఏర్పాటుకు దారితీసిందన్నారు. గ్రామ గ్రామాల ఎర్రజెండాలు ఎగురవేసి మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు.

# మెరీడియన్ విద్యార్థుల ప్రభంజనం




**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**నిన్న ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో మెరీడియన్ పాఠశాల విద్యార్థులు మరోసారి విజయ దుందుభి మోగించారు. వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించిన ఏకైక పాఠశాల మెరీడియన్ పాఠశాల. మొత్తం విద్యార్థులలో 22 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించి జిల్లాలోనే విజయ కేతనం ఎగురవేశారు. తక్కువ మంది విద్యార్థులతో ఎక్కువ 10 జీపీఏలు సాధించిన ఏకైక పాఠశాల మెరీడియన్ పాఠశాల. ప్రతి 10 మంది విద్యార్థులలో ఇద్దరికీ 10 జీపీఏలు, 9.8 జిపిఏ 21 మంది విద్యార్థులు, 9.7 జిపిఏ 17 మంది విద్యార్థులు, 9.5 జిపిఏ 10 మంది విద్యార్థులు, ఇలా 101.. మందికి పైగా విద్యార్థులు 9.0 జిపిఏ సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన మెరీడియన్స్ ని పాఠశాల యాజమాన్యం సన్మానించి, అభినందనలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్స్ రాజేందర్ రెడ్డి ,సౌజన్యలు మాట్లాడుతూ నిరంతర శ్రమ, సరైన ప్రణాళికలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన జరిపించడం వల్లనే జిల్లాలో నెంబర్ వన్ పాఠశాల గా నిలవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి, రాజా వెంకటరెడ్డి, ప్రిన్సిపల్స్ రాజేందర్ రెడ్డి, సౌజన్య మరియు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఎన్నికల్లో మాదిరిగా నిలబడాలి

– గత పది ఏళ్లుగా దోచుకున్న బిజెపిని గద్దె దించాలి

– 70 సంవత్సరాలు కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని నాశనం చేసిన బిజెపిని దివాలా తీయించాలి

పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి సతీమణి సీత రంజిత్ రెడ్డి




**నవాబుపేట్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** నవాబుపేట్ మండల పరిధిలోని ఫుల్ మామిడి, చిరిగిద్ద, చించల్ పెట్ గ్రామాలలో మంగళవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు లక్ష్యంగా ఇంటింటి ప్రచారంలో సీతా రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి దేశవ్యాప్తంగా ఒక మాదిరిగా కనబడే విధంగా గెలిపించాలని పిలుపునిచ్చారు. దేశంలో కాంగ్రెస్ విజయకేతనం ఎగిరే విధంగా ప్రతి కాంగ్రెస్ అభిమాని , కార్యకర్తలు నాయకులు సహకరించాలని అందుకే రంజిత్ రెడ్డి యొక్క గెలుపు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తీసుకొని ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గత పది సంవత్సరాలుగా ప్రజలను దోచుకుంటున్న దుష్ట బిజెపిని, పాలనను గద్దె దించి ప్రజల శ్రేయస్సు కోరే నాయకుడు నా రంజిత్ రెడ్డి కాబట్టి ప్రజలందరూ రంజిత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని తెలిపారు. గత 70 ఏళ్లగా కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అభివృద్ధిని నాశనము చేసి దేశాన్ని దివాలా తీయించే విధంగా బిజెపి చేసిందని ఈ బిజెపి పాలనను అంతమందించాలని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం బడుగు బలహీన వర్గాల కోసం అభివృద్ధి కోసం పాటుపడేది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా మన రాష్ట్రం నిదర్శనంగా ఉండాలని అందులో చేవెళ్ల నియోజకవర్గం పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీ అందించే సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రతి ఒక్కరికి అందే విధంగా ప్రతి కార్యకర్త ప్రతి నాయకుడు పాటుకోడవల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి బిమ్భారత్, నవాబుపేట్ మండల అధ్యక్షులు వెంకటయ్య, మండలం మహిళా అధ్యక్షురాలు ప్రభావతి, జిల్లా నాయకురాలు పుష్పమ్మ, బి బ్లాక్ అధ్యక్షులు రమ్యశ్రీ, చేవెళ్ల అసెంబ్లీ యూత్ ఉపేందర్ రెడ్డి, నవాబు పేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్,ఆయా గ్రామాల అధ్యక్షులు ,మాజీ సర్పంచులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

– జిల్లాలో 17 పరీక్ష కేంద్రాలలో 6500 మంది అభ్యర్థులు పరీక్షకు రాయనున్నారు

– జిల్లా ఆధనపు కలెక్టర్ రాహుల్ శర్మ




**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి):** గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. జూలై మాసంలో నిర్వహించే గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్ష కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీలు, రీజినల్ కోఆర్డినేటర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించే నేపథ్యంలో చేపట్టాల్సిన విధి విధానాలను అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్, రెవెన్యూ అధికారులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించేందుకు 6500 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు వీలుగా సామర్థ్యం 17 పరీక్ష కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. వికారాబాద్ లో 9, తాండూర్ లో 5, పరిగిలో 3 కేంద్రాలలో పరీక్షల నిర్వహణకు అన్ని వసతులతో సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టిఎస్ పిఎస్సి చైర్మన్ సూచనల మేరకు పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలతో పాటు ప్రహరీ గోడ, విద్యుత్తు, టాయిలెట్స్, త్రాగునీరు ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయంలో పూర్తి పోలీసు బందోబస్తు మధ్య పరీక్ష నిర్వహణ చేపట్టాలని సూచించారు. కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అమరేందర్ కృష్ణ, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశం లు ఉన్నారు.

### ప్రతి పోలీంగ్ స్టేషన్

# లొకేషన్‌కు ఇంచార్జ్ అధికారులను నియమించాము

– బిఎల్ఒలతో ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్పులు అందేలా చర్యలు తీసుకోవాలి

– జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి):** రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి అసెంబ్లీ సెగ్మెంట్లలో ప్రతి పోలింగ్ స్టేషన్ లొకేషన్ కు ఇంచార్జి అధికారులను నియమించామని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారము టెలికాన్ఫరెన్సు ద్వార సంబంధిత అధికారులతో మాట్లాడుతూ బి ఎల్ ఓ లతో ప్రతి ఇంటికి ఓటరు స్లిప్ప లు పంపిణి జరిగేలా చూడాలని అన్నారు. ఎన్నికల ముందు రోజు పోలింగ్ సిబ్బంది కి వసతి ఏర్పాటు, పోలింగ్ రోజు మాక్ పోల్ నిర్వహణ, స్లిప్స్ అన్ని సరి చూసుకొని డిలిట్ చేయడం , పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల, ఇ.వి.ఎం. యంత్రాల పని తీరుపై సంపూర్ణ అవగాహన కలిగి వుండాలని ఆదేశించారు. గ్రామాలలో శానిటేషన్ పై దృష్టి సారించి పిచ్చి మొక్కలు తొలగించడం, మురికి కాలవలను శుభ్రం చేయి%శీ%చడం , ప్రతి నర్సరీ లో మొక్కలకు నీరు పెట్టడం మొక్కలు బాగా పెరిగేటట్లు చూడాలని, ఎండాకాలం మొక్కలు ఎండి పోకుండా గ్రామా పంచాయతి ట్రాక్టర్ ద్వార నీరు పెట్టాలని గ్రామ పంచాయతి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపాది హామీ పథకం క్రింద చేపట్టే పనులు 100 శాతం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అవకశామున్న ప్రతి గ్రామం లో లేబర్ సమీకరణ జరగాలని, ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉపాది హామీ కూలీలు పని చేసే చోట ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, కూలీలు ఉదయమే పనిలోకి వచ్చి మధ్యాహ్నం వరకు ఇంటికి చేరుకునేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా మండలాల వారిగా ఎమండలంలో ఎంత మంది లేబర్ సమీకరణ జరిగిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ టెలి కాన్ఫరెన్సు లో ట్రైని కలెక్టర్ ఉమా హారతి, డి పి ఓ జయసుధ, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, ఏం పి డి ఓ లు, ఏం పి ఓ లు సంబంధిత అధికారులు ఉన్నారు.

## కార్మికులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడే శుభాకాంక్షలు నారెగూడ గ్రామ యూత్ ప్రెసిడెంట్ పోలీస్ రామ్ రెడ్డి

**నవాబుపేట్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నారే గూడా గ్రామం యూత్ ప్రెసిడెంట్ పోలీసు రాంరెడ్డి కార్మికులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మే డే శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భారత్ ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గం పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త పైన ఉందన్నారు. రంజిత్ రెడ్డి లక్ష్యంగా అహర్నిశల్ పనిచేయాలని అన్నారు. స్థానిక ఎన్నికలు పార్లమెంటు ఎన్నికల తర్వాత ఉన్నందున ప్రతి ఒక్క కార్యకర్త ఈ ఎన్నికల్లో కష్టపడవలసిన అవసరం ఉందన్నారు. స్థానిక ఎన్నికలు కూడా ఈ ఎంపీ ఎలక్షన్ తర్వాత ఉన్నందున అధిష్టానం మేరకు నారే గూడ గ్రామం నుంచి ఎంపీటీసీగా పోటీ చేసేందుకు అధిష్టానం ముందే ఒప్పుకున్నందువలన మా గ్రామం నుంచి ఎంపీటీసీగా పెద్దల ఆశీర్వాదంతో ముందుకు వస్తానని అందు నిమిత్తం రంజిత్ రెడ్డి గెలుపే ధ్యేయంగా భావించి అహర్నిశలు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పనిచేస్తానని తెలిపారు.



### ఎన్నికల విధులలో పాల్గొనే

# ఉద్యోగులందరు పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవాలి

– జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి





**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 30( ప్రజా జ్యోతి):** ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులందరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కుపోస్టల్ బ్యాలట్ ద్వార వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారము కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఓటరు స్పెసిలిటేషణ్ సెంటర్ ఏర్పాటు, జిల్లాలో ఎన్నికల విదులలో పాల్గొనే ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలట్ ద్వార తమ ఓటు ను వినియోగించుకోవాలని , పోస్టల బ్యాలట్ పై పూర్తి అవగాహనా కలిగి ఉండాలని అన్నారు. అందుకోసం ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సౌకర్యం కల్పించడం జరిగిందని, మీకు ఓటు హక్కు ఉన్న నియోజకవర్గం సంబంధించిన అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా మీరు ఓటు వేసే సౌకర్యం కల్పించడం జరిగిందని,అసెంబ్లీ సెగ్మెంట్ వారిగా ఎన్నికల విదులలో ఉన్న వారికీ పోస్టల బ్యాలట్ ఇస్తారు ఎంప్లాయ్ ఐ డి చూసుకొని , పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు ఫారం–12 డి ద్వారా వివరాలు ఇవ్వాలని,ఎన్నికల విదుల సర్టిఫికేట్ ఇవ్వాలని, ఫారం 12 ప్రకారం పోస్టల్ బ్యాలట్ ప్రిపరేషన్ జరుగుతుందని అన్నారు. పోస్టల బ్యాలట్ ద్వార ఓటు వేసిన తర్వాత 13–బి కవర్ లో పెట్టి సీల్ చేయాలనీ, కవర్ సీలు చేసే విషయం లో అజాగ్రత గా ఉండవద్దని , పోస్టల బ్యాలట్ ను వదలి పెట్టి బయటకు వెళ్ళవద్దని, రికార్డ్ లో ఒక్క ఓటు కూడా తేడా రాకుడదని, రిజిస్టర్లు ప్రాపర్ గా నిర్వహించాలని తప్పులు లేని ఓటరు స్పెషాలిటీ సెంటర్ లు ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశం లో ట్రిని కలెక్టర్ ఉమా హారతి, కార్మిక శాఖఅసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస రావు, మాస్టర్ ట్రైనర్ వీరకాంతం సంబంధిత అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్ఠాపన గ్రామానికి రక్ష

– మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

**తాండూర్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి :-** తాండూర్ మండలం జిన్గుర్తి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమానికి తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం గ్రామానికి రక్షణ వలయంగా ఉంటుందని చెప్పారు. ఇంతటి మహా యజ్ఞానికి రావడం సంతోషంగా భావిస్తున్నాను అన్నారు. గ్రామ ప్రజలతో పాటు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని వేడుకున్నట్లు చెప్పారు. ఇటి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రామలింగారెడ్డి, రాములు, తదితరులు పాల్గొన్నారు.



# మే 1న కార్మికులకు సెలవు

– కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు

**వికారాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 30( ప్రజా జ్యోతి):** మే డే సందర్భంగా మే 1న కార్మికులకు సెలవు ప్రకటించినట్లు కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రావు తెలిపారు. వికారాబాద్ జిల్లాలో ఉన్న దుకాణాలు, సంస్థలు ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులకు మే 1వ తేదీన వేతనంతో కూడిన సెలవును మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మే 1న సెలవు ప్రకటిస్తూ కార్మిక శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికలలో కాసాని జ్ఞానేశ్వర్‌ని గెలిపించుకుందాం

– జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికలలో కాసాని జ్ఞానేశ్వర్ ని ఉందామని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పిలుపునిచ్చారు. మంగళవారం వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మద్గుల్ చిట్టెంపల్లిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి రాబోవు పార్లమెంటరీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గోపాల్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సంతోష్ నర్సింలు, సీనియర్ నాయకులు మేక చంద్ర శేఖర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాండు, నాయకులు బి.నర్సింలు, ఆర్.మల్లేశం, కిషోర్, ముర్తుజా అలీ, సోషల్ మీడియా మల్లేష్, యూత్ అధ్యక్షులు గిరీష్ కొఠారి, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, సమయస్ఫూర్తితో ఎన్నికల విధులు నిర్వహించాలి

– అక్రమ డబ్బు రవాణా పై ప్రత్యేక నిఘా పెట్టాలి

– మల్టీ జోన్-2 ఐజిపి సుధీర్ బాబు



**వికారాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి):** జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరుగుటకు ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో, సమయస్ఫూర్తి తో పని చేయాలని మల్టీజోన్-2 ఐ జి పి సుధీర్ బాబు పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. అందులో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయాన్ని వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పూల బోకె అందించి ఐజి కి స్వాగతం పలికారు. అనంతరం ఐజిపి జిల్లా ఎస్పీతో జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణం లో జరిగే విధంగా తీసుకోవాల్సిన చర్యలు, పాటించాల్సిన నియమ నిబంధనలపైన చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ టౌన్ పోలీస్ అధికారులు సిబ్బందితో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగే విధంగా ప్రతి ఒక్కరు క్రమశిక్షణ తో, సమయస్ఫూర్తితో పనిచేయాలని, అక్రమ మద్యం, అక్రమ డబ్బు రవాణా పైన ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా జిల్లాలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును ప్రశాంతమైన వాతావరణం లో స్వేచ్ఛగా వేసుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని, ఓటర్లకు ఎవరు కూడా ప్రలోభాలకు గురి చేయకుండా చూడాలని అన్నారు. జిల్లాలో ఉన్న రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్ పైన నిఘా పెట్టాలని, చెక్ పోస్ట్ లు లలో తనిఖీలు మరింతగా పటిష్టం చేయాలనీ తెలిపినారు. ఈ కార్యక్రమం వికారాబాద్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు,ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



**యాలాల్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** చెరువులో చేపల వేట(%ఫీఱంస్త్రఱఅస్త్ర%)కు వెళ్లి వ్యక్తి మృతి చెందిన విషాకర సంఘటన యాలాల మండలం బెన్నూరు గ్రామ సమీపంలోని రాజన్ కుంటలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కురువ నరసింహులు తెల్లవారుజామున గ్రామానికి సమీపంలో ఉన్న రాజన్ కుంటలో చేపలు పట్టడానికి వెళ్ళాడు. ఫిడ్స్ రావడంతో నీటిలో పడి మృతి చెందినట్లుగా గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కురువ నరసింహులు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## వైభవంగా రేణుక మాతా అభిషేకం

**కొల్చారం ప్రజాజ్యోతి :** రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలతో అందరు చల్లగా ఉండాలని పాల్వంచ రాణి శ్రీనివాస్ గౌడ్ దంపతులు కోరుకున్నారు . అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలని స్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 18 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పాల్వంచ రాణి శ్రీనివాస్ గౌడ్ దంపతులుచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈకార్యక్రమంలో , రామకృష్ణ గౌడ్, రామాగౌడ్,పాపగౌడ్,, చక్రదర్ గౌడ ,సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మే డేను జయప్రదం చేయాలి

– మేడే పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఉత్సవాలను విజయవంతం చేయాలి

– కెవిపిఎస్ మండల నాయకులు రాయల్ నవీన్



**ధారూర్ ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి)** 1886లో చికాగో నగరములో జరిగిన మహత్కారమైన పోరాటంలో అనేక మంది కార్మికులు బలిదానం అయ్యారని గుర్తు చేశారు.దాని ఫలితంగానే నేడు ప్రపంచ వ్యాప్తంగా ఎనిమిది గంటల పని సాధించుకోవడం జరిగిందని అన్నారు.దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న హక్కులను అరికట్టడం కోసం ప్రయత్నం చేస్తున్నాడనీ నాలుగు లేబర్ కోడ్ తీసుకొని 29 చట్టానికి కుదించడం జరిగింది ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగా కార్మిక వర్గంలో విస్తారంగా తీసుకెళ్లాలని రైతాంగానికి ఉన్నటువంటి హక్కులని కనీసం మద్దతు ధరలను తొలగించడం కోసం ప్రయత్నం జరిగిందని అన్నారు.దానికి వ్యతిరేకంగానే చిరుతాత్మకంగా రైతు పోరాటం జరిగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు గుర్తు చేశారు.మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## మాదిగలను దశాబ్ద కాలం పాటు అణిచివేతకు గురి చేసిన బిఆర్ఎస్

– 30 యేళ్లుగా కాంగ్రెస్ మోసం చేసింది

– బిజెపి వర్గీకరణకు మార్గం సుగమం చేస్తూ ముందుకు వచ్చింది

– నరేంద్ర మోడీకి మాదిగలు అండగా నిలవాల్సిన అవసరం ఉంది

– ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా మాదిగలను అణిచివేతకు గురిచేసిందని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆరోపించారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రం సమీపంలోని హరిత రిసార్ట్ లో చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి ముఖ్యమంత్రిని దళితుడిని చేస్తానని చెప్పిన కెసిఆర్ మాట తప్పారని ఆరోపించారు. అకారణంగా డిప్యూటీ సీఎంగా ఉన్న రాజయ్య ను కెసిఆర్ భర్తరఫ్ చేసినట్లు చెప్పారు. దళితులకు ఎక్కడ మూడెకరాల భూమి ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా మాదిగలను గత 30 సంవత్సరాలుగా మోసం చేస్తూ వచ్చిందని ఆ పార్టీపై నమ్మకం పోయిందని అన్నారు. కానీ బిజెపి దళితులను అక్కున చేర్చుకుని, ఎస్సి వర్గీకరణకు మార్గం సుగమం చేసిందన్నారు. మూడోసారి ప్రధానమంత్రి అయ్యే నరేంద్ర మోడీకి అండగా మాదిగలు నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన నొక్కి చెప్పారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలంతా ఏ పార్టీలో ఉన్న కమలం పువ్వుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. బిజెపి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జరిగితే మాదిగలకు న్యాయం జరుగుతుందన్నారు. మాదిగల మేలు కోసం గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ పోరాటం చేస్తున్నారని చెప్పారు. వర్గీకరణ కోసం ప్రలోభాలకు లోను కాకుండా సుదీర్ఘ ఉద్యమం చేస్తున్న మంద కృష్ణ మాదిగ కు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అండగా నిలిచారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, మహాజన్ సోషల్ లిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్, బిజెపి జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కే. మల్లికార్జున్, సీనియర్ నాయకులు పెద్దింటి నవీన్ కుమార్, వడ్ల నందు, కోటిపల్లి ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని చిగుర్లపల్లి గ్రౌండ్ లో భారీ బహిరంగ సభకు మాదిగ సామాజికవర్గం నాయకులు, కార్యకర్తలు తదితరులతో కలిసి వెళ్లారు.

# గోల్డ్ మెడల్ సాధించిన యువతీ

**బెజ్జంకి, ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి)** కాకతీయ యూనివర్సిటీలో ఎంఏ చదువుతూ గోల్డ్ మెడల్ సాధించిన యువతి, సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గుగ్గిళ్ల గ్రామానికి చెందిన బోయిని మోహన్ - తారల కుమార్తె, కీర్తి. చిన్నప్పటి నుంచి విద్యలో ప్రతిభ కనబరుస్తోంది, ఆమె కేయూ ఉమెన్స్ క్యాంపస్ లో 2023-24 విద్యాసంవత్సరానికి పీజీ ఎంఏ తెలుగు విభాగంలో టాపర్‌గా నిలిచింది. కాకతీయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో మంగళవారం జరిగిన, స్నాతకోత్సవంలో.. గౌరవ అతిథి ప్రొఫెసర్ ప్రవీణ్ కుమార్, ప్రొఫెసర్ మల్లారెడ్డి కేయూ, ముఖ్య అతిథి తాటి కొండ రమేష్ వైస్ ఛాన్సలర్ కేయూ, కేయూ ఉమెన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్. బి.ఎస్.ఎల్ సౌజన్య, డాక్టర్ సుజాత, కీర్తి బంగారు పతకాన్ని అందించారు. గోల్డ్‌మెడల్ రావడం పట్ల పలువురు అభినందించారు.



## పది పరీక్షలలో సత్తా చాటిన

# నెంబర్ వన్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు










**పరిగి, ఏప్రిల్ 30 : (ప్రజా జ్యోతి)** పదవ తరగతి పరీక్షల ఫలితాలలో పరిగి నంబర్ వన్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రగతి సాధించి తమ సత్తా చాటారు. విద్యార్థులకు పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించి సబ్జెక్టులపై పట్టు పెరిగే విధంగా తీర్చిదిద్దారు. వారిలో చదువు పట్ల మరింత పట్టుదల పెరిగే విధంగా పాఠాలు బోధించి పరీక్షల్లో రాణించడానికి కృషి చేశారు. అత్యాధిక మార్కులు తో ఊతీర్ణత సాదించిన వారిలో జి. చరణ్ కుమార్ 9.2, సి చరణ్ 9.2, అఫ్సానా 8.8 గ్రేడ్ సాదించి పాఠశాలతో పాటు తల్లి దండ్రులను పేరును పేరును నిలబెట్టారని ఉపాధ్యాయులు ప్రశంసిస్తూ, ముందు కూడ ఇలాగే కష్ట పడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిచారు.

# మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

### త్వరలో కాంగ్రెస్ పార్టీ ని దింపి మళ్లీ గద్దెనెక్కుతాం

### నా ఓటమికి కారణం నా పక్కవాళ్లే



**యలాల్ అక్టోబర్ 30 ప్రజా జ్యోతి** ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ త్వరలోనే గదితీగబోతుందని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు మంగళవారం మంగళవారం యాలాల మండల పరిధిలోని జుంటుపల్లి లక్ష్మీనారాయణపూర్ గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తాండూరులో నేను ఎమ్మెల్యేగా ఓటమి పాలు కావడానికి నా పక్కవాళ్ళేనని అన్నారు త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్పోవడం ఖాయం మళ్లీ ఎమ్మెల్యే నవ్వుతానని అన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మరిచిపోయిందని విమర్శించారు ఇప్పటివరకు ఏ ఒక్క హామీలు ఇవ్వలేదని అన్నారు రైతుల విషయంలో కరెంటు సక్రమంగా ఇవ్వడం లేదని రైతు రుణమాఫీ విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వడం లేదన్నారు అదేవిధంగా ఎన్నికలకు ముందు చెప్పినట్టుగానే రైతుబంధు రైతు భరోసా పోతాయని చెప్పడం జరిగింది ఇప్పటివరకు రైతులకు రైతుబంధు ఇవ్వలేని దుస్థితిలో ఉన్నారని అన్నారు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బీసీ ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ బరిలో ఉన్నారు కాబట్టి బీసీల సత్య ఏమిటో ఈ ఓట్ల ద్వారా ఆయనను గెలిపించి చూపించాలన్నారు జ్ఞానేశ్వర్ గెలవడం వల్ల కెసిఆర్ కు మరింత బలం చేకూరుతుందని పార్లమెంట్లో కొట్లాడి నిధులు తెచ్చి గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు యాలాల మండలంలో నేను తెచ్చిన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటన్నిటిని రద్దు చేసిందని అన్నారు ఈ కార్యక్రమంలో యలల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి నాయకులు కోయిలకొండ బీమ్లు దాలాపూర్ మాజీ సర్పంచ్ వడ్డె రాములు సంఘం మాజీ సర్పంచ్ మాజీ వైస్ ఎంపీపీ అనంతయ్య ముదిరాజ్ ఆకుల బసవరాజ్ శేఖర్ రెడ్డి తిమ్మాయపల్లి కృష్ణకుమార్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకులను రుణమాఫీ పై రైతులు నిలదీయాలి

### – తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి





**బషీరాబాద్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పైలెట్ రోహిత్ రెడ్డి మంగళవారం రోజు బషీరాబాద్ మండలం నవల్గా మరియు కాసింపూర్,మంతటి గ్రామంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరు గ్యారంటీలని చెప్పి తెలంగాణ ప్రజలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేసి గద్దెనిక్కడ జరిగింది, ఏ ఒక్కరికైనా లక్ష రూపాయలు,తులం బంగారం కళ్యాణలక్ష్మి పథకం, ఇచ్చారా, నిరుద్యోగ భృతి ఏ ఒక్కరికైనా ఇచ్చారా,వృద్ధులకు పెంచిన వృద్ధాప్య పింఛన్ ఇవ్వలేదు, రైతులకు రెండులక్షల రుణమాఫీ ఎవరికైనా ఇక్కడ చేశారా,ఇటువంటి మోసపూరిత మాటలు చెప్పిఓట్లు వేయించుకున్నారు, రెండు దఫాలుగా చేవెళ్ల ఎంపీగా ఉండి ఏమి చేయలేకపోయారు, మళ్లీ మోసపోవద్దు, కాబట్టి ముదిరాజు బిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాసాని జ్ఞానేశ్వర్ నుకారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలనిఅన్నారు, ఈ కార్యక్రమంలో, వైస్ ఎంపీపీ జడల అన్నపూర్ణ, శ్రీశైల్ రెడ్డి బిఆర్ఎస్ మండల్ పార్టీ అధ్యక్షుడు రాజు పటేల్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కృష్ణ, వెంకటప్ప, లక్ష్మయ్య అశోక్ గౌతం, పాండురంగారెడ్డి, అనంతయ్య, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గవర్నమెంట్ పాఠశాలలో చదువుతూ సత్తాచాటిన విద్యార్థినులు

### – బషీరాబాద్ మండలంలో పదవ తరగతి

### టాపర్గా జి, విష్ణువర్ధన్ 8.5, బి వైష్ణవి 8.3, 506 మంది

### విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 182 మంది విద్యార్థులు పాసయ్యారు





**బషీరాబాద్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** 2024, పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో బషీరాబాద్ మండల్ టాపర్గా జి, విష్ణువర్ధన్ 8.5,రెండవ స్థానం బి వైష్ణవి 8.3, అనే విద్యార్థులు టాపర్గాని లిచారు, తెలంగాణ ప్రభుత్వం మంగళవారం రోజు పదవ తరగతి పరీక్ష ఫలితాలు విడుదల చేసింది, ఈ పరీక్ష ఫలితాల్లో గవర్నమెంట్ పాఠశాలలో చదువుతున్న గ్రామీణ ప్రాంతానికి చెందిన మట్టిలో మాణిక్యం నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు,బషీరాబాద్ మండల్ టాపర్గా బషీరాబాద్ టిఎస్ఎంఎస్ స్కూల్ చెందిన జి విష్ణువర్ధన్8.5 జిపిఏ, గొట్టిగ కుర్దు హైస్కూల్ బి వైష్ణవి 8.3 జిపిఏ రెండవ స్థానం టాపర్గా నిలవడం జరిగింది, మూడవ స్థానం కేజీబీవీ బషీరాబాద్ స్కూల్ మౌనిక 8.2, జిపిఏ టాపర్గానిలవడం జరిగింది, మండల్ టాపర్గా వచ్చిన విద్యార్థులకు మండల విద్యాధికారి, పాఠశాల ఉపాధ్యాయులు, టీచర్లు, అభినందించారు, మరియు వారితల్లిదండ్రులు సంతోష వ్యక్తం చేశారు. గత ఏడాది సంవత్సరంలో 34 శాతం విద్యార్థులు పాసయ్యారు. కానీ 2024 సంవత్సరంలో బషీరాబాద్ మండలంలో 13 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 506 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరైనారు 182 మంది విద్యార్థులు మాత్రమే పాస్ అయినారు. సుమారుగా 65 శాతం ఫెయిల్ అయ్యారు, మరియు ఇందులో విద్యార్థులద, తల్లిదండ్రులద, ఉపాధ్యాయులద, టీచర్ల కొరతన, ప్రభుత్వంలో ఏదైనా లోపం జరుగుతుందా,అని బషీరాబాద్ మండల ప్రజలు ఈ విధంగా అనుకుంటున్నారు.

# జహీరాబాద్ అభివృద్ధి మోడీతోనే సాధ్యం

### – ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్

**అల్లాదుర్గం ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం తెలంగాణ అభివృద్ధి చెందాలంటే మోడీ తోనే సాధ్యమని జహీరాబాద్ బిజెపి అభ్యర్థి బిబీ పాటిల్ అన్నారు. మంగళవారం అల్లాదుర్గంలో బిజెపి బహిరంగ సభ పెద్ద ఎత్తున జరిగింది. దీనికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వేలాదిమంది ప్రజలు ఈ సభకు హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండుసార్లు ఎంపీగా పనిచేశానని జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని మరోసారి అవకాశం ఇస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులతో జైరాబాద్ పార్లమెంట్ పరిధిలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు చేసి చూపిస్తానని ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరారు.



## కాంగ్రెస్ అభిమానులు శ్రేణులు స్వచ్ఛందంగా హాజరుకావాలి



**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :** సిద్దిపేట పట్టణంలో మే నెల 2న జరగనున్న సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో. కార్నర్ మీటింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ సూచించారు. సిద్దిపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు 43 వార్డులను చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధులు గెలిపించాలని సిద్దిపేట పట్టణంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉందని అన్నారు. సిద్దిపేట నియోజవర్గం నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. సిద్ధిపేట కార్నర్ మీటింగ్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ప్రజలకు శుభ సందేశం ఇవ్వనున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఐదు గ్యారంటీ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి చెల్లిందని అన్నారు. పదేళ్ల కేంద్రంలో ఉన్న బిజెపి ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేదని అన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామని మతం పేరిట వస్తున్న బిజెపికి ప్రజలు తగిన గుణ-పాఠం చెప్పాలని అన్నారు. మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కోపంగా మార్చిన బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. బిఆర్ఎస్ బిజెపి రెండు తోడుదొంగలని ఆ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. దేశ ప్రజలంతా కాంగ్రెస్ వైపు ఉన్నారని పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం రావడం ఖాయమని అన్నారు. కవిత జైలు నుంచి విడుదల చేయించేందుకే బిజెపితో బిఆర్ఎస్ పార్టీ కుమ్మక్కు అయిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 17 ఎంపీ సీట్లలో బిఆర్ఎస్ పార్టీ గెలిస్తే కేంద్రంలో అధికారంలోకి వస్తుందా అని అన్నారు. గెలిచిన ఎంపీ సీట్లను మోది కాళ్ళ కింద బేరం పెట్టి కవితను జైలు నుంచి విడిపించేందుకే కేసీఆర్ కుట్ర పడుతున్నారని అన్నారు. రైతులు పేదల కడుపు కొట్టిన వెంకటరామిరెడ్డికి ఓట్లు అడిగే కనీస అర్హత లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి గంప మహేందర్ రావు మార్క సతీష్ గౌడ్ దేవులపల్లి యాదగిరి గంప మహేంద్రరావు సాకి ఆనంద్ బుచ్చిరెడ్డి రియాజ్ నాయిని నరసింహారెడ్డి ముద్దమ్ లక్ష్మీ. దాస అంజయ్య పూజల గోపి తప్పెట శంకర్ గయాజుద్దీన్ హర్షద్ రషాద్. తదితరులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### సత్తా చాటిన సిర్గాపూర్

## జడ్పిహెచ్‌యస్ పదో తరగతి విద్యార్థులు

- ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఆణిముత్యాలు ఉన్నారు: ప్రధానోపధ్యాయులు ఎన్ శ్రీనివాస్







**సిర్గాపూర్ ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో మంగళవారం వెలువడ్డ పదోతరగతి ఫలితాల్లో సిర్గాపూర్ జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి బంద్గర్ సాయిరాం 9.8, మాడపతి అశ్విని 9.7, వడ్ల అనూష 9.5, వడ్ల సాగర్ 9.3, చిట్టాల ఉదయ్ కిరణ్ 9.3, నాగరి అర్చన 9.3, చాకలి శ్రీకాంత్ 9.2, బండి లావణ్య 9.2, మచ్చూరి జ్ఞనేశ్వర్ 9.2, కుమ్మరి అనిత 9.2, జల్లే కరుణ్ 9.2, జాదవ్ కిషన్ 9.2, అవుటి మోహన్ 9.2, వడిత్య అనూష 9.2 వచ్చిన విద్యార్థులకు సిర్గాపూర్ జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాల ప్రధానోపధ్యాయులు నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థులు మంచిగా కష్టపడి చదివి గ్రేడ్ సాధించారు. విద్యార్థులు మంచి కళాశాలల్లో చేరి ఇంక మంచి ర్యాంకులు సాధించాలని అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగితేనే గురువులకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు అని అన్నారు. అలాగే ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు ప్రధానోపధ్యాయులు, ఉపధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు అన్ని కష్టాలే

- నాడు ఓటుకు నోటు నేడు ఓటుకు ఓట్లు - ఆగం చేసిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి
- మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీశ్‌రావు





**రాయపోల్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** నాడు ఓటుకు నోటు అని, నేడు ఓటుకు వొట్లు లాగా కాంగ్రెస్ సర్కారు మారిందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు పేర్కొన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో రోడ్ షో లో ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త పథకాలు దేవుడు ఎరుగు, ఉన్న పథకాలు ఆగం చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరిన కేసీఆర్ పై ఇష్టారీతిగా మాట్లాడుతున్నారని, ఇది పద్ధతి అని ప్రశ్నించారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించి రాష్ట్రానికి సాగు, తాగునీరు, కరెంటు అందించిన కేసీఆర్ ను అవమానించిన రేవంత్ కు బుద్ధి చెప్పాలన్నారు. 6 గ్యారంటీల బాండ్ ను బౌన్స్ చేసిన ప్రభుత్వం పై తిరుగుబాటు చేయాలన్నారు. రుణ మాఫీ, 6 గ్యారంటీల ను ఆగస్టు 15 లోగా అమలు చేయాలని రేవంత్ కు సవాల్ విసిరితే సమాధానం లేదన్నారు. మన ప్రభుత్వం ఉన్నప్పుడు ఉన్న కరెంటు, నీళ్ల ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు. నాడు ఓట్లకోసం ప్రమిసరీ నోట్లు వ్రాసి ఇచ్చారని, నేడు ఓట్ల కోసం దేవుళ్ళ మీద ఒట్లు వేస్తున్నారు. మహాలక్ష్మి పథకంలో 2500 కోసం కాంగ్రెస్ వాళ్ళను నిలదీయాలన్నారు. ఋణమాఫీ, రైతు భరోసా ఏమైంది అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో కరెంటు, నీళ్లు, రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ అందించారన్నారు. కాంగ్రెస్ కు ఓటు వేయాలంటే వారి అబద్ధాలకు సమర్థించినట్లే అవుతుందన్నారు. తెలంగాణ అభివృద్ధి కావాలి అంటే ,వొచ్చిన తెలంగాణను నిలుపు కోవాలి అంటే బీఆర్ఎస్ కు అండగా నిలవాలి. మాయ మాటలు చెప్పే రఘునందన్ కు మరోసారి బుద్ది చెప్పాలన్నారు. ఎడ్లు, రైలుబండి, నిరుద్యోగ భృతి అని మోసం చేసిన రఘునందన్ కు మరోసారి ఓడించాలన్నారు. ప్రజలకు ఏమి చేయని బీజేపీ నాయకులు క్యాలెండర్ లతో తిరుగుతున్నారన్నారు. బీజేపీ మూలంగానే పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర ధరలు పెంచారన్నారు. వడ్లు కొనాలి అంటే బీజేపీ నాయకులు నూకలు బుక్కాలన్న వారికి ఎన్నికల్లో బుద్ది చెప్పాలన్నారు. 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేసి మీ యువతకు అండగా నిలిస్తామన్న వెంకట్రామరెడ్డికి అండగా నిలవాలన్నారు. జాయింట్ కలెక్టర్ గా పనిచేసినప్పుడు అనాథ పిల్లలు వొస్తే వారిని దత్తత తీసుకొని బాగోగులు చూసుకున్నాడని గుర్తు చేశారు.

**- గులాబీకి జై కొట్టిన రాయపోల్ - మోసగాళ్లకు బుద్ది చెప్పాలి - ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

నాడు కేసీఆర్ చొరవతోనే రాయపోల్ మండలం ఏర్పడిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. కరువు కటకాలకు నిలయమైన రాయపోల్ మండలంలో గోదావరి జలాలు పారించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. నాడు ఎడ్లు, నాగలి, నిరుద్యోగ భృతి ఇస్తామని మోసం చేసిన మోసగాడు రఘునందన్ కు బుద్ది చెప్పారన్నారు. జూటా పార్టీకి మరోసారి బుద్ది చెప్పారన్నారు. కలెక్టర్ గా పనిచేసిన వెంకట్రామరెడ్డికి ఘన విజయం అందించాలన్నారు. ఎంపీని గెలిపిస్తే హరీశన్నతో కలిసి ముగ్గురు అభివృద్ధిలో పోరాటం చేస్తామన్నారు. రాయపోల్ గడ్డ గులాబీ అడ్డాని, భారీ మెజారిటీ అందించాలని కోరారు.

**- తాటాకు చప్పుళ్లకు భయపడేదిలేదు రఘునందన్ -ఆశీర్వదించాలి అండగా ఉంటా**
**- ఎంపీ అభ్యర్థి మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి. వెంకట్రామరెడ్డి**

ఓటమిని జీర్ణించుకోలేక తనపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్న రఘునందన్ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని ఎంపీ అభ్యర్థి పి. వెంకట్రామరెడ్డి పేర్కొన్నారు. నాపై అక్కసుతో పిర్యాదు చేస్తున్నారని, నా జీవితం తెల్ల కాగితమని పేర్కొన్నారు. 11 ఏళ్లుగా మీతో కలిసి పనిచేశానని, నేడు ఒక కలెక్టర్ ను ఎంపీగా ఎన్నికయ్యే అవకాశం నాకు కల్పించాలన్నారు. నాకు కలెక్టర్ గా ఖ్యాతి ఇచ్చిన మీరు ఎంపీగా సేవ చేసుకొనే భాగ్యం కల్పించాలన్నారు. ఎడ్లు, నాగలి, నిరుద్యోగ భృతి ఇస్తామని మోసం చేసిన వారికి బుద్ది చెప్పారన్నారు. మోసం చేసిన వ్యక్తి నేడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతాడని ఆయన ప్రశ్నించారు. ప్రజా సేవకోసమే రాజకీయాల్లోకి రావడం జరిగిందని, ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఎంపీగా గెలిస్తే దుబ్బాకను సిద్దిపేట, గజ్వేల్ తరహాలో అభివృద్ధి చేస్తానన్నారు. రికార్డు చేసుకోండి. మాట తప్పేది లేదని, నిరుద్యోగ యు-వతీయువకులకు అండగా నిలబడటానికి నెలరోజుల్లో 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఒక ఫంక్షన్ హాల్ నిర్మించి పేదలకు 1 రూపాయికే ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, కత్తి కార్తీక, వెంకట నర్సింహారెడ్డి, చిందం రాజ్ కుమార్, రాజిరెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్, ఇప్ప దయాకర్, మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్, మండల ఉపాధ్యక్షులు సత్యనారాయణ, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ నినాదాలతో మరుమోగిన జన సభ

– బిజెపిని గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తాం

– మెదక్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు







**అల్లాదుర్గం ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం మెదక్ పార్లమెంట్ లో బిజెపిని గెలిపిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. అల్లాదుర్గంలో నరేంద్ర మోడీ పాల్గొన్న జనసభలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు ఇస్తూ ఎన్నికలయ్యాక ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. మెదక్ ఎంపీగా పనిచేసిన కొత్త ప్రభాకర్ రెడ్డి చేసింది ఏమీ లేదని, కాంగ్రెస్ పార్టీ దగాకూరు పార్టీ అని ప్రజలు నమ్మరాదని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశాడని, ప్రపంచ నాయకుడిగా ఎన్నో దేశాలు గుర్తిస్తున్నాయని మోడీ ఉంటేనే దేశం సస్యశ్యామలంగా ఉంటుందని ముచ్చటగా మూడోసారి బిజెపిని గెలిపించాలని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో పెద్ద స్కామ్ చేసిందని కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణ జరిపిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను తప్పిందని, కాళేశ్వరం స్కాం ను కాంగ్రెస్ తొక్కి పెడుతుందని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసును బిఆర్ఎస్ ప్రభుత్వం తొక్కి పెట్టిందని, కాంగ్రెస్ టిఆర్ఎస్ రెండు ఒకగూటి పక్షులేనని, అవినీతిలో ఆ రెండు పార్టీలు భాగస్వాములే అని దుయ్యబట్టారు. లిక్కర్ స్కామ్ కేసులో టిఆర్ఎస్ నాయకులతో పాటు ఢిల్లీలో కాంగ్రెస్ మిత్రపక్ష నాయకులు ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్, మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్, ఓబీసీ జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు అరుణ తార, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాదోతరగతి ఫలితాల్లో 9.7 సాధించిన కడ్వల్ విద్యార్థిని: ఫిర్దౌస్

– పదోతరగతి ఫలితాల్లో 100% శాతం ఉత్తిర్ణత

సాధించిన కడ్వల్ విద్యార్థులు ప్రాదనోపధ్యాయులు యశ్వంత్



**సిర్గాపూర్ ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్వల్ జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు వెలువడ్డ పదో తరగతి ఫలితాల్లో జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 100% ఉత్తిర్ణత సాధించారని ప్రధానోపధ్యాయులు యస్వంత్ అన్నారు. కడ్వల్ గ్రామానికి చెందిన ఫిర్దౌస్ బేగం 9.7, రోషిన్ 9.3, మమతా 9.0, సులోచన 9.0 సాదించారని అన్నారు. ఇందులో విద్యార్థులు 17, విద్యార్థినిలు 14 పరీక్షలో 31/31 ఉత్తిర్నత సాధించారాని అన్నారు. విద్యార్థులకు ప్రధానోపధ్యాయులు, ఉపధ్యాయ బృందం అభినందించారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు

**మల్కాజిగిరి, ఏప్రిల్ 30, (ప్రజాజ్యోతి ) :** మంగళ వారం వెలవడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పాత మల్కాజిగిరికి చెందిన "కృష్ణవేణి టాలెంట్ స్కూల్" విద్యార్థులు తమ ప్రతిభను చాటారు.ఈ సందర్భంగా పాఠశాల ఎదుట టపాసులు కాల్చి ,స్వీట్లు పంచి సంబురాలు జరుపుకు న్నారు.తమ పాఠశాల విద్యార్థులు ఈ ఏడాది అత్యుత్తమ ఫలితాలను సాధించి విజయకేతనం ఎగురవేశారని స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల.శ్రీనివాస్ తెలి పారు. పాఠశాలలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తమ పాఠశాలకు చెందిన 14 మంది విద్యార్థులకు గాను, 13 మంది విద్యా ర్థులు ఉత్తీర్ణులైనారని తెలిపారు. ఈ సంవత్స రం తమ పాఠశాల 93 శాతం ఫలితాలు సాధిం చిందని చెప్పారు. వీరిలో 9.5 జిపిఏ నుండి 6.2 జిపిఏ వరకూ సాధించిన విద్యార్థులు ఉన్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యా య బృందాన్ని పుష్ప గుచ్చాలు అందచేసి అభి నందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...మారుతున్న కాలానికి అనుగుణంగా విద్య బోధన చేస్తున్నామ న్నారు.ప్రతి సంవత్సరం 10వ తరగతిలో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని ఆయన తెలిపారు.




## మోడీ ప్రధాని కావాలంటే

# మల్కాజిగిరిలో బీజేపీని గెలిపించాలి: ఈటల రాజేందర్



**మల్కాజిగిరి,ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** దేశానికి మూడో సారి ప్రధానిగా మోడీ కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం లో ప్రతి ఒక్కర కమలం గుర్తుకు ఓటు వేయాలని బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కోరారు. మంగళవారం మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరి ధిలోని బీజేఆర్ నగర్ లో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. అలాగే గౌతంనగర్ డివిజన్ పరిధిలోని బీహార్ బస్తీలో పాదయాత్రతో ప్రచారం చేశారు.ఈ సందర్భం గా ఆయన స్థానికులను కలిసి,కరపత్రాలను అంద చేసి, ఈ ఎన్నికల్లో 'కమలం పువ్వు' గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటూ భారత దేశాన్ని అభివృద్ధి పథంలో తీసు కు వెళుతున్న ప్రధాని నరేంద్ర మోడీకి అండగా అందరూ నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మోదీ నాయకత్వాన దేశం అన్ని రంగాలలో ముందుకు వెళు తుందని తెలిపారు. అందరి హృదయాలలో మోడీ ఉ న్నారని తెలిపా రు. నరేంద్ర మోదీకి మద్దతుగా ఈ ఎన్నికల్లో మల్కాజిగిరి లోక్ సభ పరిధిలోని ప్రజలందరూ 'కమలం పువ్వు' గుర్తుకు ఓటు వేసి, తనను భారీ మెజారిటీతో గెలిపించాల ని ఈటల రాజేందర్ కోరారు. తనను గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి చేయడంతో పాటుగా, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీకే.మహేష్, బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడుభానుప్రకాశ్,మల్కాజిగిరి, మౌలాలి డివిజన్ల కార్పొరేటర్లు శ్రవణ్ కుమార్,సునీత శేఖర్ యాదవ్, బీజేపీ జిల్లా కో– కోశాధికారి జీడి.బాలచందర్ గౌడ్, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివి జన్ అధ్యక్షుడు జీఎస్ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు బాబు సింగ్, లవ కుమార్, శ్రీ హర్ష, మల్లికార్జున్, విఠోభా, మేకల మోహన్ యాదవ్, ఆనంద్ గౌడ్, శివకుమార్, బాలరాజు, శ్రీనివాస్ ము దిరాజ్,రాజు, గీత, వర లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





**మల్కాజిగిరి, ఏప్రిల్ 30, (ప్రజాజ్యోతి):** క్రైస్తవుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళ వారం సైనిక్ పురి కిన్నెర గ్రాండ్ లో మల్కాజిగిరి ఆల్ పాస్టర్స్ సమావేశం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఆయన, బీఆర్ ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్య ర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి హాజరైనారు. ఈ సందర్భంగా పాస్టర్ లు వారిరువురిని శాలువా లతో మర్యాద పూర్వకం గా సన్మానించి, ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ క్రైస్తవుల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని చెప్పారు. మల్కాజిగిరి లో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కా రం కావాలంటే, త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి, బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. తన తల్లి పేరిట ఏర్పాటు చేసిన అరుంధతి ఆసు పత్రిలో వైద్య సేవలన్ని ఉ చితంగా అంద చేస్తు న్నామని,అర్హులైన పేద లు ఈ అవకాశాన్ని విని యోగించుకోవాలని ఆయ న కోరారు. మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..ఈ సారి తనను ఆశీర్వదించి గెలిపిస్తే అందరికీ అందు బాటులో ఉ ంటూ , నియో జకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. సమా జంలో ప్రతి ఒక్కరూ సేవా మార్గంలో నడవాలని, అందరూ కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించా రు. ఏ మతమైనా ఇదే విషయాన్ని చెబుతుం దని, దీనిని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో పాస్టర్స్ లియోనార్డ్,మహేష్, సల్మాన్, ఆనంద్, దిన కరన్, అరుణ్, ఆశీర్వా దం,ఆల్ మల్కాజిగిరి పాస్టర్స్‌తో పాటుగా, జవహర్ నగర్ కార్పొరే టర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరు శురాంరెడ్డి, రాము యాద వ్, ఉపేందర్ రెడ్డి,అమీ నుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో

# గీతాంజలి హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం

– నలుగురు విద్యార్థులకు 10/10 జిపిఏ




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్30:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలోని గీతాంజలి హై స్కూల్ నందు 41 మంది విద్యార్థులకు గాను 100% ఉత్తీర్ణతతో పాటు నలుగురు విద్యార్థులు బర్లనందు,అనిల్ నాయక్,శివ చరణ్,రాహుల్ 10/10 జిపిఏ సాధించడం జరిగింది.విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, పాఠశాల యాజమాన్యం వెంకటయ్య మరియు మహేష్ అభినందించడం జరిగింది.

## మరో మారు నరేంద్ర మోదీ
# ప్రధానమంత్రి కావాలని దేశ ప్రజల ఆకాంక్ష : ఈటల జమున



**మౌలాలి, ఏప్రిల్ 30, (ప్రజాజ్యోతి):** మరో మారు నరేంద్ర మోదీ ని ప్రధానమంత్రిని చేసుకో వడానికి దేశ ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఉన్నారని,అదే అందరి ఆకాంక్ష అని బీజేపీ మల్కా జిగిరి ఎంపీ అభ్యర్థి ఈట ల రాజేందర్ సతీమణి ఈటల జమున అన్నారు. మంగళవారం వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అధ్యక్ష తన 300 మంది మహిళ లతో ఆనంద్ బాగ్ బృందావన్ గార్డెన్స్ లో నిర్వహించిన 'మహిళ సమ్మేళనం' కార్యక్రమాని కి ఆమె ముఖ్య అతిథిగా హజరైనారు. ఈ సంద ర్భంగా ఈటల జమున మాట్లాడుతూ..దేశంలో మరోసారి బిజెపి ప్రభుత్వం రావాలని,నరేంద్ర మోదీ ప్రధాని కావాలని బలంగా కోరుకుంటున్నట్లు చెప్పారు. అదే విధంగా త్వరలో జరగబోయే మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఈటల రాజేం దర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలను అమ లు చేయడం ద్వారా, దేశంలోని పేద ప్రజలకు న్యాయం చేస్తున్నారని తెలిపారు. పదేళ్ల పాలన లో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కానీ, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కానీ సహకరిం చడం లేదని విమర్శించా రు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ ఎస్ పార్టీ లను చిత్తుగా ఓడించి, బీజేపీ అభ్యర్థులను గెలిపించు కుని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సహకరిం చాలని ఆమె కోరారు. మహిళల సాధికారత కోసం మీరంతా నడుం బిగించాలని ఆమె పిలు పునిచ్చారు. ఎల్ల వేళలా మీకు అండగా ఈటల రాజేందర్ ఉంటారని, తాను కూడా సహకరిస్తా నని ఈటల జమున స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీ.కే. మహేష్ ముదిరాజ్, ఉ మామహేశ్వరీ,బీజేపీ వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ఓంప్రకాష్, నాయకులు ఉడత నవీ న్, నీలం శ్రీనివాస్, సుశీ ల, అంజలి,సాయిసురే ష్, శ్రీకాంత్, జగదీష్ చారీ, నరేందర్,శివ, వెంకటేష్, జ్యోతి, సుమలత తదిత రులు పాల్గొన్నారు.

# ఇంటింటికి కమలం పువ్వుల పంపిణీ

## - వినూత్న రీతిలో బీజేపీ నేతల ఎన్నికల ప్రచారం



**మౌలాలి, ఏప్రిల్ 30, (ప్రజాజ్యోతి):** మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం మౌలాలి డివిజన్ లో ఆ పార్టీ నాయకులు వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారం చేపట్టి, ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. మంగళవారం ఆ పార్టీ సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ ఆధ్వ ర్యంలో ఎంజె కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. "ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్" అనే నినాదంతో ప్రచారం జోష్ పెంచారు. ఇంటింటికి వెళ్ళి కమలం పువ్వులను పంపిణీ చేస్తూ, మహిళల నుదుట బొట్టు పెట్టి, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఈటల రాజేం దర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రజలను ఆకట్టుకుంటు న్నారు. నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివ రించారు. ఈ సందర్భంగా మేకల మోహన్ యాదవ్ మాట్లాడుతూ...మల్కాజిగిరి లోక్ సభ నియోజక వర్గం పరిధిలోని ప్రజలు ఆలోచించి ఈ దఫా కమలం పువ్వు గుర్తుకి ఓటు వేసి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను ఆశీర్వదించాలని కోరారు. తద్వారా మల్కాజిగిరి సమగ్రాభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. మల్కాజిగిరిలో బీజేపీని గెలిపిస్తే, ఈ ప్రాంతం మరింత వేగవంతంగా అభివృద్ధి జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణాన్ని పూర్తి చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీకి,బీజేపీ ప్రభుత్వానికే చెందుతుం దన్నారు. ప్రజలు మెచ్చిన పాలన చేస్తూ, నిస్వార్థం గా పని చేసే 'మోదీ' మరో సారి ప్రధాని కావడం ఖాయమని, అలాగే మల్కాజిగిరి ఎంపీ స్థానా న్ని కూడ బీజేపీ బంపర్ మెజారిటీతో కైవసం చేసుకుంటుందని ఆయన దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాండు రంగా చారి, బసప్ప, భానుకృష్ణ, శ్రీలత రెడ్డి, దీప్తి, హేమ లత, వాణి, నటరాజ్, వేణు, గణేష్,శేఖర్, మహే ష్ యాదవ్, అర్జున్ తది తరులు పాల్గొన్నారు.

## భారీ మెజారిటీతో 'బీఆర్ ఎస్'
# విజయ ఢంకా మోగిద్దాం: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, ఏప్రిల్ 30, (ప్రజాజ్యోతి):** మరో మారు మల్కాజిగిరి లో భారీ మెజారిటీతో విజయం సాధించి 'బీఆర్ ఎస్' విజయఢంకా మోగి ద్దామని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం ఈస్ట్ అనంద్ బాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సిం గ్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల ( కార్నర్ మీటింగ్) సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే, కార్యకర్త లను ఉద్దేశించి మాట్లాడు తూ... బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా ఉండి, కష్టపడి పని చేసి కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఆయన అడుగు జాడల్లో నడుస్తూ, బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిం చుకుందామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో జవహార్ నగర్ కార్పొరే టర్ ఏకే మురుగేష్, మాజీ కార్పొరేటర్ ఆకులనర్సింగ్ రావు, జేఏసీ వెంకన్న, సీనియర్ నేతలు రావుల అంజయ్య, మండలి చిన్నాయాదవ్, గఫర్,గీతాగుప్తా,పల్లె విజయకుమారి, కేబుల్ రమేష్, సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు

# కామారెడ్డి పట్టణంలో పరిశుభ్రతపై పరిశీలన

## - మున్సిపల్ చైర్మన్ ఇందుప్రియ



**కామారెడ్డి జిల్లా టౌన్ ప్రజా జ్యోతి 30** కామారెడ్డి పట్టణంలోని గొల్లవాడ ఇస్లాంపుర, 29 వార్డ్ లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్, ఆదేశాల మేరకు, మురికి కాలువలు సరిగా లేనందున ఇస్లాంపుర, గొల్లవాడ ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు ఆ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి దగ్గరుండి మురికి కాల్వలను జేసీబీ,పెట్టి శుభ్రం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, తేజపు మానస ప్రసాద్, పాత శివ కృష్ణమూర్తి, సుగుణ, మమత సాయిబాబా, చాట్ల వంశీ, జహీరా బేగం యామిన్, ఆస్మా అంజత్,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని
# పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎమ్మెల్యే



**మాచారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 30.** మండలం సర్దాపూర్ తాండ బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త నునవత్ గంగారాం మరణ వార్త తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్ వారి ఇంటికి వెళ్లి వారి మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాని ఇచ్చి 50వేల రూపాయలు రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి కుటింబానికి ఎప్పటికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మాచారెడ్డి జెడ్పిటిసి సభ్యుడు మినుకూరి రాంరెడ్డి,కామారెడ్డి ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు గారు,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ కుంబాల రవి,అధికార ప్రతినిధి గైని శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు పగడాల బాలచంద్రం, మాజీ సర్పంచ్ అంజి నాయక్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాజగౌడ్ తదితరులు పాల్గొన్నారు,

# ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం

**కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి ఏప్రిల్ 30** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు ముమ్మరంగా ఇంటింటా ప్రచారాన్ని కొనసాగించారు. అదేవిధంగా ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేయబోయే పనుల గురించి, కాంగ్రెస్ మేనిఫెస్టో లోని అంశాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు ప్రత్యేక ఒక సైనికుడిలా పని చేయాలని ప్రజలతో మమేకమై కష్టనష్టాలను తెలుసుకుంటూ వారికి కావలసిన సహాయ సహకారాలకు సైనికుడిగా పని చేయాలని పిలుపు మేరకు కాంగ్రెస్ శ్రేణులు ఉ త్సాహంతో గత వారం రోజుల నుండి గడపగడపకు ప్రతి బూత్ స్థాయి లెవెల్ ఇన్చార్జిలతో ప్రచార కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా సురేష్ షెట్కర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్





**నాగిరెడ్డిపేట ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుందని అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ తెలిపారు. మంగళవారం మండలంలోని మాల్తుమ్మెద, అబెద్ నగర్, తాండూర్ వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యంలో తేమ శాతాన్ని కొలిచి, తూకం చేసే ప్రక్రియను,తూకం యంత్రాలను, రికార్డులను పరిశీలించారు. కేంద్రంలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని నిర్వహకులకు సూచించారు. .జిల్లాలో సోమవారం వరకు ఒక లక్ష 32 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, ఒక కోటి 84 లక్షల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మూడు రోజులలో రైతు ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందని. కొన్ని వరి ధాన్య కొలుగోలు కేంద్రాలలో హమాలీల కొరత ఉండటంతో ధాన్యం కొనుగులలో ఆలస్యమవుతుందని హమాలీ కొరత లేకుండా సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూడాలని సొసైటీ సీఈఓలకు సూచించారు రైతులతో మాట్లాడుతూ వరి దాన్య కేంద్రాలలో మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు వంటి మౌలిక వసతుల పట్ల ఆరా తీశారు. వడగాలులు వీస్తున్నందున రైతులకు ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించారు. ధాన్యం సేకరణలో రైతులకు ఏ చిన్న ఇబ్బంది సైతం తలెత్తకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు . కొనుగోలు కేంద్రాలలో అవసరం మే-రకు లారీలను అందుబాటులో ఉంచాలని లారీ కాంట్రాక్టర్లను ఆదేశించామన్నారు. తరచూ మిల్లర్లలతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ కేంద్రాల నుండి ధాన్యం వచ్చిన వెంటనే దించుకొని, ట్రక్ షీట్ అందజేయాలని,లారీలను వెయిటింగ్ లో పెట్టవద్దని, హమాలీలలను అధిక సంఖ్యలో పెట్టుకోవాలని, ధాన్యం భద్రపరచుటకు స్థలం ఏర్పాటు చేసుకోవాలని సూచించామన్నారు. ఎక్కడా గన్ని సంచుల కొరత రాకుండా ప్రతి రోజు మానిటరింగ్ చేస్తున్నామని అదేవిధంగా త్వరితగతిన ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసి రైతుల ఖాతాలో డబ్బులు జమచేయాలని ఆదేశించామన్నారు. అధికార యంత్రాంగం యావత్తు రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తూ వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పిస్తున్నామని అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందం, వ్యవసాయ అధికారి విజయ్ శేఖర్, సొసైటీ సీఈవోలు పవన్ కుమార్ జైపాల్ రెడ్డి, ఆర్ఐ మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై పాల్గొన్న కలెక్టర్

### – కలెక్టర్ జితేష్ వి పాటిల్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఏప్రిల్ 30**

మంగళవారం సంగారెడ్డి కలెక్టర్ లో జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై సహాయ రిటర్నింగ్ అధికారులు నోడల్ ఆఫీసర్లు, వాణిజ్య పన్ను లు ఆదాయపన్ను శాఖల అధికారులు వివిధ ఎన్నికల బృందాల తో జరిగిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ సింధు శర్మ. ఈ సమావేశంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు గోపాల్ జి తివారి,వ్యయ పరిశీలకులు మోతీలాల్ షెటే, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్ మాధవి, జహీరాబాద్ నియోజకవర్గంలోని ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే "మేడే" ప్రపంచ కార్మిక దినోత్సవం

- ప్రపంచ కార్మిక సంఘాల దినోత్సవం..!
- అన్ని రకాల కార్మిక సంఘాల అభ్యున్నతి కోసం మేడే..!



**కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి,ఏప్రిల్ 30 ప్రపంచ కార్మిక దినోత్సవం..!** పోరాడితే పోయేదేమీ లేదంటూ..! బానిసత్వం, వెట్టిచారికికి వ్యతిరేకంగా, శ్రమదోపిడీని ఎదురిస్తూ కార్మిక లోకం కీలక హక్కులు సాధించుకున్న దినం మే డే. శ్రమకు తగిన గుర్తింపు, సరైన వేతనం, రోజుకు 8 గంటల పని హక్కును కార్మికులు పోరాడి సాధించుకున్న " మే 1" ని ఇండియా సహా వందలాది దేశాలు ప్రపంచ కార్మిక దినోత్సవంగా జరుపుకొంటాయి.

**మే 1 అంటే 'మేడే'....!**

దీన్ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని కూడా పిలుస్తారు. అమెరికాలో మాత్రం ప్రస్తుతం దీన్ని 'లాయల్టీ డే'గా వ్యవహరిస్తున్నారు. ఇండియా సహా చాలా దేశాల్లో మే డేని సెలవు దినంగా పాటిస్తారు. కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడిపెట్టలేకున్నా 1886లో అమెరికాలోని షికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మేడే పుట్టుకకు పునాది వేసిందని చెబుతారు.

**కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం....!**

నినదిస్తూ 1886, మే1న చాలామంది కార్మికులు పోరాటం చేపట్టారు. దానికి మద్దతుగా నాలుగు రోజుల తరవాత షికాగోలోని హే మార్కెట్‌లో చాలామంది ప్రదర్శన నిర్వహించారు. కానీ ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారు. మానవుడు చక్రం కనిపెట్టడం నాగరికత మార్పునకు, కాల క్రమంలో పారిశ్రామికీకరణకు దారితీయగా, కార్ల్ మార్క్స్ శ్రమదోపిడీని నిర్వచించిన తర్వాత కార్మిక పోరాటాలు, హక్కుల స్పృహ క్రమంగా పెరుగుతూ వచ్చాయి. 'ప్రపంచ కార్మికులారా ఏకంకండి.. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప..' అని ఎలుగెత్తి చాటాడు కార్ల్ మార్క్స్..!

**కార్ల్ మార్క్స్ నినాదం...!**

పోరు నినాదమై ప్రపంచ కార్మికులను ఆకర్షించింది. ఇదే స్ఫూర్తితో 1886లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు శ్రమశక్తికి తగిన గుర్తింపు, పనికి తగిన వేతనం, పనిగంటల తగ్గింపు డిమాండ్‌తో పారిశ్రామికవేత్తలపై తిరగబడ్డారు. రోజుకు 18 గంటలు,16 గంటలు పని చేయలేమని, బానిసత్వంతో బతకలేమని నినదించారు. ఈ పోరాటంలో నాటి పెట్టుబడిదారి (యజమాని) వర్గం కొందరు వందలాది మంది కార్మికులను పొట్టనపెట్టుకున్నది. ఈ పోరాటం తర్వాతే ప్రపంచ కార్మికులు రోజుకు 8 గంటల హక్కును సాధించుకున్నారు.

**1889 నుంచి 1890 వరకు...!**

అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలూ, నిరసన ప్రదర్శనలూ చోటుచేసుకున్నాయి. నాటి అమ-రుల త్యాగానికి ప్రతీక 'మే డే'. ఏటా మే 1వ తేదీన ""ప్రపంచ కార్మికుల దినోత్సవం" జరుపుకుంటున్నాం. కాలక్రమంలో ప్రపంచవ్యాప్తంగా మే డే స్వరూపం మారుతూ వచ్చింది. అనేక దేశాల్లో ఆ రోజున పోరాటాలూ, నిరసన ప్రదర్శనలూ చేపట్టడం పరిపాటైంది.

**1900 నుంచి 1920 వరకూ..!**

యూరప్‌లో ప్రభుత్వ, ధనిక వ్యాపారుల దోపిడీని ఎండగడుతూ సోషలిస్టు పార్టీల ఆధ్వర్యంలో మే1న నిరసన ప్రదర్శనలు జరిగేవి. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో మే డే నాడు యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు చేపట్టేవారు. తరవాతి దశకాల్లో మే 1ని నాజీల వ్యతిరేక దినోత్సవంగా జరిపేవారు. రెండో ప్రపంచ యుద్ధం తరవాత యూరొపియన్ దేశాల్లో మే1ని సెలవు దినంగా పాటించడం మొదలుపెట్టారు. అనంతరం అనేక దేశాలు ఇదే బాటలో నడిచాయి. చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించిన అనేక సంక్షేమ పథకాలు ఆ రోజునే అమల్లోకి రావడం మొదలయ్యాయి.

**అటు సంక్షేమ పథకాల అమలుతో పాటు నిరసన...!**

కార్యక్రమాలకూ మే 1 వేదికగా మారింది. వేర్వేరు దేశాల్లో పెట్టుబడిదారీ వ్యవస్థపై నిరసన ప్రదర్శనలు కూడా ఆ రోజునే మొదలయ్యాయి. అనేక ఇతర కార్మిక ఉద్యమాలూ మే డే నాడే ప్రాణం పోసుకున్నాయి. భారత్‌లోని కొన్ని రాష్ట్రాల్లో మే డేని సెలవు దినంగా పాటిస్తారు. ట్రేడ్ యూనియన్లు ఇదే రోజున ధర్నాలతో పాటు ర్యాలీలు, ఇతర ప్రదర్శనలనూ చేపడతాయి. కార్మికుల పని వాతావరణంతో పాటు వేతనాలూ మెరుగవ్వాలన్నది చాలాకాలంగా లేబర్ యూనియన్ల ప్రధాన డిమాండ్‌గా మారింది. అందుకే కారల్ మార్క్స్ ప్రపంచ కార్మికులారా ఏకంకండి బానిస సంకెళ్ల విముక్తికై శ్రమించి ఏ కతాటిపై తరిమికొట్టే ఆయుధం ఒక కార్మిక శక్తి మాత్రమే ఉందని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత కారల్ మార్క్స్ కు దక్కింది.


# కోలీవుడ్ వెళ్తున్న శ్రీలీల

స్టార్ హీరోయిన్ శ్రీలీల కోలీవుడ్ ఎంట్రీకి రెడీ అవుతోంది. అజిత్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమాలో ఆమె హీరోయిన్ గా సెలెక్ట్ అయినట్లు తెలుస్తోంది. తెలుగు ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. గుడ్ బ్యాడ్ అగ్లీ టైటిల్ తో దర్శకుడు అధిక్ రవిచంద్రన్ రూపొందిస్తున్నారు. ఈ దర్శకుడు గతంలో విశాల్ తో మార్క్ ఆంటోనీ సినిమాను తెరకెక్కించారు. త్వరలో సెట్స్ మీదకు వెళ్లనున్న ఈ సినిమా శ్రీలీలకు ఫస్ట్ తమిళ సినిమా కానుంది. తెలుగులో ఇటీవల వరుస ఫ్లాప్స్ ఎదుర్కొంది శ్రీలీల. ఇక్కడ ఆమె క్రేజ్ తగ్గినట్లు కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో తమిళ సినిమాలు చేయడం ఆమెకు మంచి ఆప్షన్ కానుంది. అజిత్ స్టార్ హీరో కాబట్టి ఆయనతో సినిమా చేస్తున్న శ్రీలీల ఆ తర్వాత తమిళంలో బిజీ అయ్యే ఛాన్సెస్ ఉన్నాయి.



# "పుష్ప 2లో క్రేజీ సీక్వెన్స్

టాలీవుడ్ నుంచి ఈ ఇయర్ వస్తున్న మరో ప్రెస్టీజియస్ మూవీ పుష్ప 2. సుకుమార్ డైరెక్షన్ లో అల్లు అర్జున్ నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఫినిషింగ్ స్టేజ్ లో ఉంది. ప్రస్తుతం హైదరాబాద్ లో ఈ సినిమా చిత్రీకరణ జరుపుతున్నారు. ఈ సినిమాలో అల్లు అర్జున్ అండ్ ఫైటర్స్ తో ఓ క్రేజీ సీక్వెన్స్ ప్లాన్ చేస్తున్నారు సుకుమార్. నీటి అడుగున ఈ ఫైట్ సీక్వెన్స్ ఉంటుందని తెలుస్తోంది. ఇది సినిమాకు హైలైట్ అయ్యేలా రూపొందిస్తున్నారట. పుష్ప 2 సినిమా ఆగస్టు 15న ఈ సినిమా గ్రాండ్ గా వరల్డ్ వైడ్ రిలీజ్ కు రాబోతోంది. ఈ సినిమాకు పాన్ ఇండియా లెవెల్లో క్రేజ్ ఏర్పడింది. ఇది పుష్ప ప్రీ రిలీజ్ బిజినెస్ లో క్లియర్ గా కనిపిస్తోంది. రిలీజ్ కు ముందే భారీ ప్రాఫిట్ నెంబర్స్ చూస్తోంది పుష్ప 2. ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. రష్మిక హీరోయిన్ గా నటిస్తోంది. రేపు ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్ కానుంది.






# 'కల్కి'లో కంసుడిగా కమల్ హాసన్ ?

రెబల్ స్టార్ ప్రభాస్ కల్కి సినిమా భారీ స్టార్ కాస్టింగ్ తో తెరకెక్కుతోంది. ఈ సినిమా రిలీజ్ డేట్ ను ఇటీవలే జూన్ 27గా అనౌన్స్ చేశారు. రిలీజ్ డేట్ ప్రకటించినప్పటి నుంచి సినిమాను వీలైనంత త్వరగా పూర్తి చేసే పనితో పాటు ప్రచార కార్యక్రమాలూ మొదలుపెట్టారు. రీసెంట్ గా అమితాబ్ బచ్చన్ క్యారెక్టర్ లుక్ ను రిలీజ్ చేశారు. ఆయన అశ్వత్థామగా ఎలా ఉండబోతున్నాడో రివీల్ చేశారు. ఇక ఇప్పుడు మరో కీలక పాత్ర చేస్తున్న స్టార్ కమల్ హాసన్ క్యారెక్టర్ లుక్ రిలీజ్ చేస్తారని టాక్ వినిపిస్తోంది. మహాభారత కాలం నుంచీ మొదలయ్యే ఈ సినిమా కథలో కమల్ హాసన్ కంసుడిగా నటిస్తున్నారట. నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ ఇదే అప్డేట్ ను ఇస్తున్నట్లు టాక్ మొదలైంది. డార్లింగ్స్ చిన్న సర్ ప్రైజ్ అంటూ వైజయంతీ మూవీస్ ట్వీట్ చేసింది. ఇది కమల్ క్యారెక్టర్ గురించే అంటున్నారు.

# హారర్ కామెడీ కథతో 'తిండిబోతు దెయ్యం'

తిండిబోతు దెయ్యం అనే పేరుతో యూట్యూబ్ లో యానిమేషన్ వీడియోస్ పాపులర్ అయ్యాయి. మిలియన్స్ కొద్దీ వ్యూస్ ఈ తిండిబోతు దెయ్యం వీడియోస్ కు వస్తుంటాయి. ఇదే పేరుతో ఇప్పుడు సినిమా ప్రారంభమైంది. ఈ చిత్రాన్ని శ్రీ శౌర్య క్రియేషన్స్ తమ ప్రొడక్షన్ నెం.1గా నిర్మిస్తోంది. నరసింహ బోదాసు, మోనికా సమత్తార్, తన్నీరు వాసవి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రాన్ని తన స్వీయ దర్శకత్వంలో నరసింహ బోదాసు తెరకెక్కిస్తున్నారు. ఇవాళ హైదరాబాద్ లో జరిగిన తిండిబోతు దెయ్యం సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీనియర్ డైరెక్టర్ రేలంగి నరసింహారావు అతిథిగా హాజరయ్యారు. కామెడీ మూవీస్ ఎప్పుడూ వర్కవుట్ అవుతాయని, దానికి హారర్ ఎలిమెంట్స్ కలిపిన సినిమాకు సక్సెస్ తప్పకుండా దక్కుతుందని ఈ సందర్భంగా రేలంగి నరసింహారావు అన్నారు. నిర్మాత, దర్శకులు, హీరో 'నరసింహ బోదాసు' మాట్లాడుతూ..కొన్నేళ్ల పాటు ఇండస్ట్రీలో నిలదొక్కుకుని మంచి చిత్రాలు నిర్మించాలని నూతన చిత్రనిర్మాణ సంస్థ శ్రీ శౌర్య క్రియేషన్స్ ను స్థాపించాం. ప్రొడక్షన్ నెం.1గా 'తిండిబోతు దెయ్యం' ను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నాం. ఈ సినిమాలో కొత్తదనం ఉంటుంది. అని చెప్పారు.



## దర్శకుడు త్రినాథరావుకు పితృవియోగం


దర్శకుడు త్రినాథరావు నక్కిన ఇంట విషాధం నెలకొంది. ఆయన తండ్రి సూర్యారావు



అనారోగ్యంతో కన్నుమూశారు. దీంతో చిత్ర పరిశ్రమలోని పలువురు ఆయనకు సానుభూతి తెలియజేస్తూ సూర్యారావుకు సంతాపం చెబుతున్నారు. అనకాపల్లి త్రినాథరావు సొంతూరు. హీరో సందీప్ కిషన్ తో పాటు నిర్మాత రాజేశ్ దండ తదితరులు అనకాపల్లి వెళ్లి త్రినాథరావు కుటుంబ సభ్యులను ఓదార్చారు. త్రినాథరావు నక్కిన ధమాకా సినిమాతో దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు. ఆయన ప్రస్తుతం సందీప్ కిషన్ హీరోగా ఓ సినిమాను రూపొందిస్తున్నారు. సొంత్ ప్రొడక్షన్ కంపెనీ స్టార్ట్ చేసి సినిమాలు నిర్మిస్తున్నారు. హీరోయిజం ఉన్న ఎంటర్ టైన్ మెంట్ కమర్షియల్ సినిమాలు రూపొందించడంలో త్రినాథరావు నక్కిన టాలీవుడ్ లో గుర్తింపు పొందారు.

# రన్వీర్ సింగ్ తో ప్రశాంత్ వర్మ "రాక్షస"

హనుమాన్ పాన్ ఇండియా సక్సెస్ తో స్టార్ హీరోల దగ్గర కావాల్సినంత క్రెడబిలిటీ సంపాదించుకున్నారు యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ. ఆయన ఇప్పుడు బాలీవుడ్ హీరో రన్వీర్ సింగ్ తో ఓ సినిమాకు ప్లాన్ చేసుకుంటున్నారు. ఈ సినిమాకు రాక్షస అనే టైటిల్ ఖరారు చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ మూవీని అఫీషియల్ గా అనౌన్స్ చేయబోతున్నారు. సూపర్ హీరో కథతో హనుమాన్ ను తెరకెక్కించిన ప్రశాంత్ వర్మ..ఇప్పుడు మరో విభిన్నమైన కథాంశంతో రాక్షస సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. స్వాతంత్ర్యం రాకముందు ఇండియాలో జరిగే కథతో ఈ సినిమా ఉండనుంది. జై హనుమాన్ కంటే ముందే రన్వీర్ సింగ్ మూవీని లాంఛ్ చేయబోతున్నారట.





# మతోన్మాద మనువాదాన్ని ఓడించండి

## లౌకికత్వమును కాపాడే కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ బాల మల్లేష్

చేవెళ్ల ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి): దేశంలో మతోన్మాదం మనువాదాన్ని పెంచి పోషించే బిజెపిని ఓడించి లౌకికవాదమును కాపాడే ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గ వర్గ సభ్యులు ఎన్ బాల మల్లేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం చేవెళ్లలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామస్వామి




అధ్యక్షతన అంబేద్కర్ భవన్లో జరిగిన చేవెళ్ల పార్లమెంట్ సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎన్ బాల మల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 10 ఏండ్ల బిజెపి పాలనలో దేశం అధోగతి పాలు అయిందని విమర్శించారు. దేశంలో 400 పార్లమెంట్ సీట్లు గెలుస్తామని ప్రచారం చేస్తూ మైండ్ గేమ్ ఆడుతుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి 10 ఏళ్లకు 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వవలసి ఉండగా ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టి నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తుందని విమర్శించారు. విదేశాల్లో ఉన్న నల్ల డబ్బును స్వదేశానికి తెచ్చి ప్రతి భారతీయ కుటుంబంలో 15 లక్షల రూపాయల డబ్బును వారి బ్యాంకు ఖాతాలో వేస్తామని చెప్పి వేయక ప్రజలను మోసం చేశారన్నారు. దేశంలో మతోన్మాదమును పెంచి ప్రజలను విడగొట్టి మరోసారి అధికారంలోకి రావాలని బిజెపి ఎత్తులు వేస్తుందని ఆ ఎత్తులను కమ్యూనిస్టులు చిత్తు చేయవలసిన అవసరం ఉందని దేశంలో మనువాదమును తీసుకువచ్చే ప్రజలను బానిసలుగా మార్చాలని కుట్రలు పన్నుతున్నారని పేర్కొన్నారు. దేశంలో పెట్రోల్ డీజిల్ నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ప్రజలపై ఆర్థిక భారాలు మోపిందని అన్నారు. బిజెపి బిఆర్ఎస్ పార్టీలు జతకట్టి ప్రజల ఆకాంక్షలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి బీఆర్ఎస్ లను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలరాజు మాట్లాడుతూ..

కార్మికులు పోరాడి అనేక కార్మికుల హక్కుల కోసం చట్టాలు తెచ్చుకున్న వాటిని బిజెపి ప్రభుత్వము ఆ చట్టాలను కాళ్ల రాసిందని విమర్శించారు రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ... బిజెపి ప్రతిపక్షాలపై ఐటి సిబిఐ ఈడి కేసులు బనాయించి ప్రశ్నించే గొంతులను నొక్కి వేశారని విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించే ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిట్ సిపిఐ జిల్లా నాయకులు ప్రభు లింగం పుస్తకాల నర్సింగ్ రావు గోపాల్ రెడ్డి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు జైపాల్ రెడ్డి దత్తు నాయక్ చందు నాయక్ వడ్ల సత్యనారాయణ చేవెళ్ల మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి సహాయ కార్యదర్శి ఎం డి మక్బూల్ శంకర్పల్లి కార్యదర్శి సుధీర్ మొయినాబాద్ కార్యదర్శి శ్రీనివాస్ షాబాద్ కార్యదర్శి జంగయ్య గండిపేట్ కార్యదర్శి బాబురావు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల ఏఐటియుసి మండల నాయకులు శివ శివయ్య యాదగిరి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు భారీ షాక్

## బీజేపీలో చేరిన ఎనిమిది మంది కౌన్సిలర్లు

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):** సార్వత్రిక ఎన్నికల ముందు కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలకు చేవెళ్ల నియోజకవర్గంలో భారీ షాక్ తగిలింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఎనిమిది మంది కార్పొరేటర్లు భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి,మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 32వ డివిజన్ కార్పొరేటర్ వేముల నర్సింహా,36వ డివిజన్ కార్పొరేటర్ మల్లేష్ ముదిరాజ్,28వ డివిజన్ కార్పొరేటర్ అరుణా ప్రభాకర్ రెడ్డి,కొఆప్షన్ మెంబర్ ఎల్లమ్మబీ బీఆర్ఎస్ కు చెందిన 12వ డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్,31వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి రాజు,44వ డివిజన్ కార్పొరేటర్ జ్యోతి కిషోర్,2వ డివిజన్ కార్పొరేటర్ గౌరీ శంకర్, భారతీయ జనతా పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.ఈ సందర్భంగా చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయమన్నారు. నరేంద్ర మోదీని మరోసారి దేశ ప్రధానిని కాకుండా ఎవ్వరూ ఆపలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ విజన్,మోదీ నాయకత్వానికి ఆకర్షితులైన చాలా మంది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు గుడ్ బై చెప్పి బీజేపీలో చేరుతున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఎనిమిది మంది కార్పొరేటర్ల చేరికతో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ ఖాతాలో చేరుతుందని ఆయన చెప్పారు. గత బీఆర్ఎస్ పాలనలో మీర్ పేట్ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని మన కొత్త పాలక వర్గం రాగానే కేంద్రం నుంచి వచ్చే ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేసుకుందామని కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో



మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాంచ్ న్యాయ్ గ్యారంటీలతో దేశంలోని అన్ని వర్గాల ప్రజలకి అండగా నిలుస్తుంది

## నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్...

**కూకట్ పల్లి, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో నేడు సాయంత్రం 6 గంటలకి జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షో, మూసాపేటలో కార్నర్ మీటింగ్ ను




విజయవంతం చేయుటకు బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటింరెడ్డి వినయ్ రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జ్ బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పాంచ్ న్యాయ్ గ్యారంటీలతో దేశంలో అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పనిచేస్తుందని, కాంగ్రెస్ కు ఓటు వేసి మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ని ఎంపీగా గెలిపించినట్లే సునీతమ్మకు కూడా కూకట్ పల్లి ప్రజలు భారీ మెజారిటీ అందించాలన్నారు. తెలంగాణకు బిజెపి ఏం చేసిందని ఓట్లు వేయాలని ప్రశ్నించారు. రేపు జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సేవలు ఎనలేనివి..

**ఎస్బి పల్లి తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్**

**పాలమూరు అభివృద్ధి, పేదలకు చేయూత**

**ఇముల నర్వలో ఇంటింటా ప్రచారంలో దూసుకెళ్తున్న అంబటి ప్రభాకర్**

కొత్తూరు ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) దేశానికి,రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ ఎంతో చేసిందని ఎస్బి పల్లి తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ అన్నారు. మంగళవారం కొత్తూరు మండలంలోని ఇముల నర్వలో



ఇంచార్జ్ ఎస్బి పల్లి తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇందిరమ్మ హాయంలోనే ఈ పాలమూర్ ప్రాంతం అభివృద్ధి జరిగిందని తెలిపారు.పేదలకు భూములు, ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీలలో ఐదు పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగం నాయక్, కాజా,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డా.రాజ్ నారాయణకు అమెరికా ప్రొఫెసర్లచే సన్మానం

**హైదరాబాద్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ సంఘ సేవకులు, తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ కు మే 3న అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సాస్ యూనివర్సిటీలో ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు



సన్మానిస్తున్నట్టు ప్రొఫెసర్ డేవిడ్ ఏ డైని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ శాంతి, జాతీయ సమైక్యత, మతసామరస్యం, క్షయ, ఎయిడ్స్ నివారణ, క్యాన్సర్, గుండె, మధుమేహం, ధూమపానం, న్యాయ చట్టాలపై అవగాహన శిబిరాలను, కాలుష్యం నియంత్రణకు, మాదకద్రవ్యాల వ్యతిరేకంగా, సమాజాభివృద్ధి సంక్షేమం కొరకు, హైపర్ టెన్షను మొదలు అంశాలపై తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులుగా కూడా కొనసాగుతూ సమాజ సేవలో గత 40 ఏళ్లుగా నిరంతరం కృషి చేస్తూ ప్రజలను సదస్సులు ర్యాలీల ద్వారా కొన్ని వేల కార్యక్రమాలు నిర్వహించినందుకు గుర్తించి సన్మానిస్తున్నట్టు తెలిపారు. ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యక్రమాలు నిర్వహిస్తూ కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వాలు, గవర్నర్లు, రాష్ట్ర హైకోర్టు జడ్జిల ద్వారా ఎన్నో అవార్డులు అందుకున్నారు. వైద్య రంగంలో గత 30 ఏళ్లుగా అపార సేవలు అందించి ఉస్మానియా జనరల్ హాస్పిటల్ ఆగస్ట్ 2020లో పదవి విరమణ చేశారు. గతంలో హైకోర్టు లోక్ అదాలత్ సభ్యునిగా న్యాయ శిబిరాలను ఎన్నో నిర్వహించి హైకోర్టు జడ్జిల ద్వారా అవార్డులు ప్రశంసలు అందుకున్నారు.

## ప్రజా నాయకుడి వెంటే నడుస్తాం....

### కాంగ్రెస్ తోనే ప్రజాపాలన సాధ్యం..

**కూకట్ పల్లి, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ, కూకట్ పల్లి అస్ బెస్ట్ ఆఫ్ కాలనీలో బిర్లా కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు సుమారు



500 మంది ప్రజా నాయకుడి వెంటే నడుస్తామని, కాంగ్రెస్ తోనే ప్రజాపాలన సాధ్యం అని గ్రహించి మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురేస్తామని, పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి గెలుపు ఖాయమని, కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతిఒక్కరి కృషి రేపటి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, నల్ల సంజీవ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, మరేళ్ల శ్రీనివాస్, ఏకాంత్ గౌడ్, బాప్పుక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణీ ప్రశ్నపత్ర లీకుల వ్యవహారంపై విచారణ చేపట్టాలి

కూకట్ పల్లి, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) : సింగరేణీ ప్రశ్నపత్ర లీకుల వ్యవహారంపై విచారణ చేపట్టి వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ధర్మారపు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో



ధర్మారపు శ్రీకాంత్ మాదిగ (న్యాయవాది) మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గత ప్రభుత్వంలో సింగరేణి నియామక ప్రక్రియలో జరిగిన అవినీతి పైన గుట్టు చప్పుడు కాకుండా ఆ అవినీతి అక్రమాల్ని కప్పి పెట్టే ప్రయత్నం చేశారు. ఇందుకు ముఖ్య వేదిక అయిన జేఎన్టీయూ హైదరాబాద్ విశ్వవిద్యాలయం రెక్టర్ మరియు విశ్వవిద్యాలయ ఉప కులపతి ఇరువురు గత ప్రభుత్వం లో కీలకంగా ఉన్న వ్యక్తి లతో సంబంధంతో తను చెప్పినట్టు చేశారు. గోవా లో పరీక్ష వారికి సంబందించిన వ్యక్తుల ద్వారా రాపించారు అనే ఆరోపణలు ఉన్నాయి. పరీక్ష కేంద్రం లో కూడా ప్రశ్న పత్రం తెరిచి ఉండడం అందరికి అనుమానాలు వ్యక్త అయ్యాయి. అన్ని పేపర్లో వార్తలు రావడం ద్వారా మరియు గోదావరిఖని కి చెందిన వ్యక్తి కి ఇంజనీరింగ్ లో 20 సబ్జెక్టులో ఫెయిల్ అయిన వ్యక్తి ఈ పరీక్షలో క్వాలిఫై అవ్వడంతో అక్కడ అందరు అనుమానాలు వ్యక్త పరిచారు. వెంటనే హై కోర్ట్ ను ఆశ్రయించి కేస్ వేయడం జరిగిందని అన్నారు. ఆ కేస్ విచారణ మొదలు అవ్వగానే ఈ ముఠా సభ్యులు ఈ పరీక్షను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. ఇలా వారు ఈ కూపం నుండి తప్పించుకున్నారు. ఈ అవినీతికి ఒడిగట్టింది జె ఎన్ టి యు హైదరాబాద్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ విజయ కుమార్ రెడ్డి ఉప కులపతి కట్టా నరసింహా రెడ్డి కానీ వారు ఇప్పుడు హాయిగా ప్రభుత్వ ఇచ్చే అన్ని వసతులు అనుభవిస్తూ ఉన్నారు. ఇలాంటి అవినీతి పరులపైన విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్య మంత్రి ని అభ్యర్థిస్తున్నామని అన్నారు.

# అర్బన్ వర్క్ తన క్రొత్త ఫ్లెక్సీ స్పేస్ కేంద్రాన్ని హైదరాబాదులో ప్రారంభం

**శేరిలింగంపల్లి,ఏప్రిల్30(శేరిలింగంపల్లి):** అర్బన్ వర్క్, ఫ్లెక్సీ స్పేస్ పరిశ్రమలో ఒక ముదంజలో ఉన్న పేరు, వీరు తమ కొత్త కేంద్రాన్ని రహేజా మైండ్ స్పేస్, హై టెక్ సిటీ హైదరాబాద్ లో ప్రారంభించారు ఈ అత్యాధునిక వర్క్ స్పేస్ 50,000 చదరపు అడుగులు వ్యాపించి 900 మందికి కూర్చొనే సౌకర్యం కలిగిస్తుంది ఈ చొరవ 50 మరియు 500 మధ్య ఉద్యోగుల సంఖ్య గల విస్తృత శ్రేణి సంస్థలకు సేవలందించడం లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీ యొక్క ట్రాక్ రికార్డ్ కు అనుగుణంగా,ఈ కొత్తగా ప్రారంభించిన ఈ కేంద్రం నేటి వ్యాపారాలు,నిపుణుల విభిన్న అవసరాలను తీర్చగల చురుకైన పని వాతావరణాలను అందించడానికి అర్బన్ వర్క్ యొక్క నిబద్ధతను సూచిస్తుంది.ఈ రూపకల్పన ఒక ఆధునాతనతో కూడిన సాధారణత్వం కలిగి కార్యశీలతకు పొందికకు ప్రాధాన్యం ఇస్తుంది. ఇందులోకి ప్రవేశించినప్పుడు,లాంజ్ లోని విభిన్న భాగాలకు పైకప్పు ఒక స్పష్టమైన గైడ్ గా ఉపయోగపడుతుంది,మూలలలో ఉంచబడిన ఆర్ట్ ఫ్రేమ్ లు కారిడార్ వెంబడి స్తంభాల అమరికకు పరిపూ-ర్ణతను ఇస్తాయి, దీనివలన క్రమబద్ధీకరించబడిన ప్రవాహాన్ని సులభతరం చేసి వీక్షకులను ఆర్ట్ వర్క్ ను వ్యవస్థీకృత పద్ధతిలో చూడడానికి అనుమతించి, ఆ ప్రాంతానికి ఒక కార్పొరేట్ వాతావరణాన్ని పెంపొందింపజేస్తుంది.హైదరాబాద్ లో మార్కెట్ పోకడల వ్యవస్థాపక అభివృద్ధి అవకాశాల దృష్ట్యా, ఈ వర్క్ స్పేస్ అర్బన్ వర్క్ యొక్క భవిష్యత్ ఆలోచనా ప్రణాళిని సూచిస్తుంది 2023 నాటికి, హైదరాబాద్ యొక్క ఫ్లెక్సీ స్పేస్ మార్కెట్ భారతదేశంలో మొత్తం ఫ్లెక్సిబుల్ ఆఫీస్ డొమైన్ వ్యాప్తిలో 6% వాటాను కలిగి ఉంది.కనుక, రాబోయే రెండు సంవత్సరాల్లో,ఆఫీస్ రియల్ ఎస్టేట్ మార్కెట్ యొక్క ఈ విభాగం మొత్తం గ్రేడ్ ఎ కార్యాలయ ప్రదేశంలో 9-10% ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ ప్రాంతంలోని ప్రధాన సెకండరీ బిజినెస్ డిస్ట్రిక్ట్ ను లక్ష్యంగా చేసుకొనే ఉద్దేశ్యం తో ఈ ప్రాజెక్ట్ యొక్క స్థానాన్ని వ్యూహాత్మకంగా ఎంచుకోవడం జరిగింది. కనెక్టివిటీ సౌకర్యాలు, నివాస ప్రాంతాలకు సామీప్యత మరియు భౌతిక మరియు సామాజిక మౌలిక సదుపాయాలను విస్తరించే సామర్థ్యాన్ని బట్టి, దేశం యొక్క ఫ్లెక్స్ స్పేస్ అవసరాలలో ఎస్ బిడిలు ప్రధాన భాగాన్ని కలిగి ఉండడం గమనార్హం.గణాంకాల ద్వారా సూచించబడిన సానుకూల అమ్మకాలు



మరియు ఆవిష్కరణ గణాంకాలు, స్థిరమైన ధర పెరుగుదల,పెరుగుతున్న లావాదేవీల సంఖ్యలు మరియు స్థిరమైన అద్దె వృద్ధి రేట్లు గుర్తించబడిన స్థితిస్థాపక మరియు క్రమంగా అభివృద్ధి చెందుతున్న ఫ్లెక్సి స్పేస్ ల్యాండ్ స్కేప్ వంటివి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అభివృద్ధి చెందిన వర్క్ స్పేస్ పరిష్కారాలను అందించడం ద్వారా వ్యాపారాల యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి అర్బన్ వర్క్ వంటి ప్రొవైడర్ లకు మార్గం సుగమం చేస్తుంది.అర్బన్ వర్క్ సహ వ్యవస్థాపకుడు,సిఇఒ అనుజ్ మునోత్ మాట్లాడు%%తూ,రహేజా మైండ్ స్పేస్ లో మా కేంద్రాన్ని ప్రారంభించడంతో అర్బన్ వర్క్ యొక్క చురుకైన వర్క్ స్పేస్ సామాజిక భావన యొక్క విలక్షణమైన మిశ్రమాన్ని హైదరాబాద్ కు తీసుకురావడం మాకు సంతోషంగా ఉంది.

# గతప్రభుత్వం పదేళ్ల పరిపాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేసింది

కూకట్ పల్లి, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) : మల్కాజ్గిరి పార్లమెంట్, కూకట్ పల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ లోని



ఏవిబి పురం కి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు ఆర్ వాసు ఆధ్వర్యంలో వందలాది మంది కూకట్ పల్లి కాంగ్రెస్ సీనియర్ యువ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు సమన్వయంతో, డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఏవిబిపురం ప్రజలు కల్మషంలేనివారు అని, ఈ కాలనిని ఏర్పాటు చేసిన మాధవరం సుదర్శన్ రావుని జీవితాంతం మర్చిపోమని అన్నారు. గతప్రభుత్వం పదేళ్ల పరిపాలనలో ఏవిబిపురం ప్రజలను నమ్మించి నట్టేట ముంచిందని, 26 కులాలను బీసీ లో చేర్చుతామని కేటీఆర్ మాటిచ్చి మోసం చేసారని, నేడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 26కులాలను బీసీ లో కలుపుతామని మేనిఫెస్టోలో పెట్టారని, ఇప్పుడు దానిపై ప్రభుత్వం ఒక కమిటీని వేసి అతీత్వరలో నిర్ణయం వస్తుందని బండి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, గోవింద్ గౌడ్, జ్యోతి, అనిల్, కిరణ్, పాపారావు, మేఘా పాల్గొన్నారు. పార్టీలో చేరిన ముక్యులు ఆర్ వాసు, పోల్ నాయుడు, గుంపు మోహనరావు, గోవింద్, పల్లి తిరుపతి, కొర్రా వెంకట్రావు, దుర్యోధన్, జీవరత్నం, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీని విమర్శించే నైతిక హక్కు రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదు

**అట్టడుగు వర్గాల అభివృద్ధియే బీజేపీ లక్ష్యం**

**అంత్యోదయ స్ఫూర్తితో మోడీ పాలన కొనసాగుతుంది**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**

**కొత్తూరు మున్సిపాలిటీ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**

**కొత్తూరు ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణం షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచార కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి హాజరై నరేంద్ర మోడీ పదేళ్ళ సుపరిపాలనను ప్రజలకు సవివరంగా వివరించారు. వారితో పాటు నర్సింహా గౌడ్, నాగరాజు చారి,రణధీర్ గౌడ్, శ్రీశైలం,మల్లేష్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..గతంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు అబద్దపు హామీలు ఇచ్చి దగా చేసిందని,రైతులను,పేదలను, నిరుద్యోగులను,మహిళలను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసారని అన్నారు.గరీబ్ హటావో అని నినాదమిచ్చి దేశాన్ని 70 ఏళ్ళు పరిపాలించి, దేశాన్ని ఆర్థిక రంగంలో బలహీనపరచి,దేశ సంపదను దోచుకున్నది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు.విలువలు లేని నాయకులకు నరేంద్ర మోడీని విమర్శించే అర్హత లేదని మండిపడ్డారు.నరేంద్ర మోడీ గతపదేళ్లలో పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమల చేశారని 2047 వరకు వికసిత్ భారత్ మోడీ సంకల్పమని,ఆర్థికంగా 5వ స్థానంలో ఉన్న భారత్ ను మొదటి స్థానంలో ఉంచడమే మోడీ గారి లక్ష్యమని అన్నారు. రాబోయే ఐదేళ్లలో అవినీతి రహిత పాలనను అందించడం, అట్టడుగు వర్గాల అభివృద్ధియే బీజేపీ లక్ష్యమని అన్నారు.మరోసారి నరేంద్రమోడీ ప్రధాన మంత్రి కావడం ఖాయమని, అందులో మహబూబ్ నగర్ పార్లమెంట్ డీకే అరుణమ్మని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## మండుతున్న ఎండలలో సైతం బిజెపి పార్టీ ప్రచారం

బిజెపి అభ్యర్థి ఎం రఘునందన్ రావు

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి): 113వ డివిజన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కే సుజాత ఆధ్వర్యంలో గౌతంనగర్ కాలనీ పలు కాలనీలో మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఎం



రఘునందన్ రావు గెలుపు కొరకై ఇంటింటికి ప్రచారం నిర్వహించిన భూత్ అధ్యక్షులు చిట్ల కుందన్ ముదిరాజ్, వినోద్ ముదిరాజ్.మన దేశ ప్రధాని నరేంద్ర మోడీజీ నిరంతర సేవలను తెలియజేస్తూ,మోడీజి కోవిడ్-19 విపత్తు సమయంలో చేసిన నిరంతర సేవలు యావత్తు ప్రపంచం మెచ్చుకుంది,అలాగే మన దేశాన్ని ఖ్యాతిని ప్రపంచ నలుమూలల చాటి ఉన్నత శికారని తీసుకెళ్ళారు మన మోడీనే,అలాంటి గొప్ప వ్యక్తికి మరల మీరు మీ అమూల్యమైన వోట్ ప్రగతి వైపు అడుగులు వేయాలి,అందుకే !! అబీకిబర్ బి హమ్ మోడీజీకొ బానయేంగే అప్నా దేశ్ కె ప్రధాన మంత్రి బిజెపికి ఓటు వేయాలని కరపత్రం పంచడం కోరడం జరిగిందిఈ ప్రచార కార్యక్రమంలో చిట్ల సరిత, కార్తీక్ ముదిరాజ్, ఉప్పలాపు సునీత, పవార్ పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్ లీగల్ సెల్ కన్వీనర్ గా అడ్వకెట్ విజయ్ నాయక్ నియామకం

- న్యాయవాదుల సమక్షంలో ఘనంగా సన్మానం

**యాచారం, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** భువనగిరి పార్లమెంట్ లీగల్ సెల్ కన్వీనర్ గా అడ్వకెట్ విజయ్ నాయక్ ను బీజేపీ



రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ జీ. రామారావు నియమించారు. మంగళవారం జిల్లా కోర్ట్ ప్రాంగణంలో విజయ్ నాయక్ ను న్యాయవాదుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. అనంతరం అడ్వకెట్ విజయ్ నాయక్ మాట్లాడుతూ..భువనగిరి పార్లమెంట్ లీగల్ సెల్ కన్వీనర్ గా తనను నియమించినందుకు చాలా సంతోషం గా వుందన్నారు. మోదీ నాయకత్వంలో దేశ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానని, పేద ప్రజలకు న్యాయపరమైన సేవలు అందిస్తానని అన్నారు. వచ్చే పార్లమెంటరీ ఎన్నికలో బీజేపీ అధిక మెజారిటీతో గెలవడానికి నిస్వార్థం గా పని చేస్తానన్నారు. కార్యక్రమం లో పీఠం ప్రదీప్ కుమార్, నరేష్ కుమార్, జిల్లా బార్ అసోసియేషన్ ఈసీ మెంబర్ వంశీ కృష్ణ , న్యాయవాదులు మురళి కృష్ణ, ప్రశాంత్,నరేష్, రామ్అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉపాధి కూలీలకు 400 ఇస్తాం

### ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

### చించోడు, దేవునిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

**నందిగామ, ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి)**

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే ఉపాధి హామీ కూలీలకు వందరోజుల పనితో పాటు 400 రూపాయలు ఇస్తామని షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం ఫరూక్ నగర్ మండల పరిధిలోని చించోడు, దేవునిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవునిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మమేకమై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పనులు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అమల్లోకి తెచ్చింది సోనియాగాంధీయేనని, పేదల ఆకలి తీర్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఈ పథకాన్ని తెచ్చారని చెప్పారు. వంద రోజుల పనిని 42 రోజులకు తగ్గించారని, కూలీ కూడా తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న బిజెపి టిఆర్ఎస్ పార్టీలు ప్రజలను మోసం చేశాయని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని



కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 2 లక్షల రుణమాఫీ ఏమైంది రేవంత్ రెడ్డి !

### బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి

### చేవెళ్లలో రైతు సమ్మేళనం

### రైతులు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయం : తల్లోజు ఆచారి

**చేవెళ్ల ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9వ తేదీన రైతులకు 2



లక్షల రుణమాఫీ చేస్తానన్న రేవంత్ రెడ్డి రుణమాఫీ ఏమైందని కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు.

చేవెళ్ల మండల కేంద్రంలోని కెజిఆర్ గార్డెన్ లో మంగళవారం రైతు సమ్మేళనం కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి, తల్లోజు ఆచారి అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చింది అన్నారు. 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని ఐదు నెలలు గడిచిన ఇంతవరకు గ్యారెంటీలకు గ్యారెంటీ లేకుండా పోయిందన్నారు. డిసెంబర్ 9వ తారీకు నాడు తెలంగాణలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని మాట తప్పిన కాంగ్రెస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో బొంద పెట్టాలన్నారు. విదేశాలలో రైతులు ఎలా ధనవంతులుగా ఉన్నారో మన దేశంలో కూడా రైతులను ధనవంతులు చేయాలని మోడీ ఆలోచిస్తున్నారని అన్నారు.మోడీ వస్తే మోటార్లకు మీటర్లు పెడతారని బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసిందన్నారు. బిఆర్ఎస్ సబ్ స్టేషన్ టూ సబ్ స్టేషన్ మీటర్లు పెడితే విద్యుత్ దొంగతనం కాకుండ ఉండేది అన్నారు.కాళేశ్వరం లక్ష కోట్ల స్కామ్ అన్నారు.కాంగ్రెస్ అంటేనే స్కాములని కరెంటు కోతలు చేస్తూ రైతులను ఇబ్బంది పెడుతుంది అన్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఇంజనీర్ డిజైన్ కాదని కాంట్రాక్టర్ డిజైన్ అన్నారు. కమిషన్ ల కోసమే పాలమూరు రంగారెడ్డి అన్నారు. ఇంజనీరింగ్ డిజైన్ చేసిన ప్రాజెక్టు అయితే కేంద్ర



ప్రభుత్వం జాతీయ హోదా కల్పించేది అన్నారు.రైతు చట్టాల గురించి తెలియని వాళ్ళు అప్పుడు ధర్నాలు చేశారు.ప్రభుత్వం వస్తే రైతు మూడు చట్టాలు మళ్ళీ తీసుకువస్తుందన్నారు.రైతుబంధు భూస్వాములకు ఎందుకని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వారా రైతులకు పెట్టుబడి కింద 2000 రూపాయలు సంవత్సరంలో 2 సార్లు వేస్తుంది అన్నారు. రైతులంతా బిజెపి పార్టీ వైపే ఉన్నారని రైతుల సంక్షేమం కోసం మోడీ అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు బిజెపి పార్టీ ని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ వ్యతిరేకంగా పనిచేస్తుందన్నారు.ఆరు గ్యారంటీలు ఎటుపోయాయన్నారు. 2 రెండు లక్షల రుణమాఫీ డిసెంబర్ 9 చేస్తానని ప్రజలకు మాట ఇచ్చి మళ్లీ ఆగస్టు 15న చేస్తానని రైతులను మరోసారి మోసం చేస్తుంది అని అన్నారు. 17ఎంపీ స్థానాలు గెలిస్తే రాష్ట్రములో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుంది అన్నారు.

సారా సీసా అమ్మడానికి పోతే కవిత కడిగిన ముత్యం లాగా ఎలా వస్తుందాని ప్రశ్నించారు. చేవెళ్లపార్లమెంట్లో బిజెపి పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు,కిసాన్ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరు

**కేశంపేట్ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి**

**కొత్తూరు మండల ఎన్నికల ఇన్చార్జిగా కేశంపేట "జేజమ్మ"**

**వంశీ చందర్ రెడ్డి గెలుపే లక్ష్యం.. మండుటెండలు సైతం లెక్కచేయకుండా ప్రచార పర్వం**

**ఊరూరా ప్రజల నీరాజనం... గడపగడపకు పథకాల ప్రచారం**

కొత్తూరు ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరని కేశంపేట్ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు.త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా కొత్తూరు మండలం ఎన్నికల ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న కేశంపేట జేజమ్మ"(జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి) మండుటెండల్లో సైతం లెక్క చేయకుండా మంగళవారం కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని మల్లాపూర్, మల్లాపూర్ తాండ,మక్తగూడ, గూడూర్ గ్రామాలలో గడప గడపకు తిరిగి కాంగ్రెస్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డిని గెలిపించుకొనీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టే అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన ఆమెకు ప్రజలు నీరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రఘు తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న బిజెపిని ఓడించాలి

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య
- ఎండి జహంగీర్ గెలిపించాలని ప్రజల్లో ముమ్మర ప్రచారం
- పదేళ్లుగా బిజెపి ప్రభుత్వం ఒరగబెట్టింది ఏమీ లేదు

**యాచారం, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భువనగిరి సిపిఎం పార్టీ పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని కోరుతూ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య ఆధ్వర్యంలో ధర్మన్నగూడలో ఇంటింటా తిరుగుతూ కరపత్రాల ద్వారా అవగాహన కల్పిస్తూ ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. అంజయ్య మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 10 ఏళ్లుగా అధికారంలో ఉండి పేద ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. నల్ల డబ్బు తీసుకొచ్చి ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షలు వేస్తామని వేయకుండా మాట తప్పారని నోట్లు రద్దు చేసి ప్రజలను ఇబ్బంది పెట్టారన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేసిందని దేశం అన్నిరంగాలలో వెనుక బడి పోయిందని బీజేపీ పాలనలో హత్యాలు, అత్యాచారాలు, దాడుల పెరిగి పోతున్నాయని అన్నారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న బిజెపినీ ఓడించాలని ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహిస్తున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను కూడ ఓడించాలని పిలుపునిచ్చారు. నిరంతరం పేద ప్రజల కోసం పనిచేస్తున్న సీపీఎం పార్టీ అభ్యర్థి జహంగీర్ ను ప్రజలు అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు మాజీ వైస్ ఎంపీపీ ఎం శ్రీమన్నారాయణ, శాఖ కార్యదర్శి పి రమేష్, మాజీ సర్పంచి ఎం భాషయ్య



ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు పేద వర్గానికి చెందిన జనులకు మేడే దినోత్సవ శుభాకాంక్షలు: బేరి రామచంద్ర యాదవ్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** బీసీ పోరాటయోధుడు బీసీల కు న్యాయం కోసం పోరాటం చేస్తున్న ఉమ్మడి తెలుగు రాష్ట్రాల చైర్మన్ బేరి



రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి యూనివర్సిటీ గేటు వద్ద మే డే పురస్కరించుకొని సమావేశం నిర్వహించారు. సుమారుగా 80 శాతం ఉన్న ప్రజలు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ పేద జనుల కోసం పోరాడుచున్న ఆంధ్ర రాష్ట్రంలో బోడె రామ్ చందర్ పైన అగ్రవర్ణాల చేస్తున్న దాడి, దౌర్జన్యాలు బీసీ ఐక్యవేదిక, బీసీ ఫెడరేషన్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం,అభిమానులు తీవ్ర నిరసన తెలుపుతూ ఖండించడం జరిగింది.తరతరాలుగా పేద ప్రజానీకమైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కూలి జనాలపై అగ్రవర్ణాల ధనవంతుల దౌర్జన్యాలు దాడులు కొనసాగడం శోచనీయం. పోరాటమే ఏకైక లక్ష్యంగా అధికారమే అంతిమ లక్ష్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీస్ యొక్క జేఏసీ ఏర్పాటు చేసి తెలుగు రెండు రాష్ట్రాల్లో పోరాటం చేసి అధికారం సాధించడం కోసం జైసి రూపంలో అందరూ పాల్గొనాలని బీసీఐక్యవేదిక.అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ పేద జనం కోసం కూలీ వర్గం కోసం కార్మిక కర్షక దీనజనులకు అండగా న్యాయం కోసం పోరాటం చేద్దామని ప్రజలకు ఇందులో భాగస్వామ్యం కమ్మని తెలపడం జరిగింది. ఈ సమావేశంలో తెలుగు ఉమ్మడి రాష్ట్రాల చైర్మన్ తెలంగాణ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తో పాటు,, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ఐక్యవేదిక యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్, మాణిక్ సింగ్, స్టూడెంట్స్ చేసి చైర్మన్ యాదవ్, మేడే ఉష కమిటీ చైర్మన్ మరియు కార్మిక విభాగం కార్యదర్శి, సుదర్శన్ సింగ్, ప్రవీణ్ కుమార్ శివ రాజయ్య, బిసి ఐక్యవేదిక ఆర్గనైజింగ్ సెక్రటరీ మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డి గెలుపు కోసం సీతమ్మ ప్రచారం

బ్రహ్మ రథం పడుతున్న ప్రజానీకం

అభివృద్ధి అందుబాటులో ఉండే రంజిత్ రెడ్డిని గెలిపించండి : గడ్డం సీత రంజిత్ రెడ్డి

**చేవెళ్ల ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి):** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు కోసం ఆయన సతీమణి గడ్డం సీత రంజిత్ రెడ్డి చేవెళ్ల మండలం ఆలూరు



వెంకన్న గూడ అంతారం గ్రామాలలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఆలూరు గ్రామంలో సీతమ్మ ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... చేవెళ్ల ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా ప్రజలందరికీ అందుబాటులో ఉండే నాయకుడు గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో రంజిత్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ పథకాలను రెండు లక్షల రు-ణమాఫీ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందన్నారు. ప్రజలు బిఆర్ఎస్ బిజెపి నాయకుల మాటలను నమ్మిమోసపోవద్దని అన్నారు. పదేళ్లు బీర్ ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది అన్నారు. 10 ఏళ్ల మోడీ పాలనలో రాష్ట్రానికి ఏం చేశారో ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలి అన్నారు. దేశంలో మోడీ రాష్ట్రంలో కెసిఆర్ రైతులను నిరుద్యోగ యువతను మోసం చేశారని మోసం చేసిన పార్టీలను పక్కకు నెట్టి కాంగ్రెస్ కు పట్టం కట్టాలన్నారు.ప్రజాసేవకే అంకితమై ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ నేను ఉన్నానని ధైర్యం రంజిత్ రెడ్డిని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే



మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారని గుర్తు చేశారు. మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. చేవెళ్లలో రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలు నాయకులు రంజిత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు సమత వెంకట్ రెడ్డి, మహిళ కార్యదర్శి గోనే సరిత ప్రతాపరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, గోనె ప్రతాపరెడ్డి, ఎంపీటీసీ గుండాల రాములు,డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య గౌడ్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మల్లేష్, అనంత రాములు, కావలి వెంకటేష్ బాబు, కొండనోళ్ల రాంరెడ్డి, తరుణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, మణికంత, హైమద్,మద్దెల జంగయ్య బండారు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణిస్తూనే పది ఫలితాల్లో మొదటి స్థానం

- జిపిఏ 8.7 సాధించిన బండికంటి ఉమామహేశ్వరి
- జిల్లాస్థాయి క్రీడల్లో పతకాల సాధనలో కీలకపాత్ర
- భవిష్యత్తులో ప్రోత్సహిస్తే క్రీడల్లోనూ, చదువుల్లోనూ అద్భుతాల సాధన
- వెల్లువెత్తుతున్న ఉపాధ్యాయుల, గ్రామస్తులు అభినందనలు



**యాచారం, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** ఓవైపు క్రీడల్లో కీలక పాత్ర వహిస్తూనే మరోవైపు తన విద్యాభ్యాసంలో రాణిస్తూనే పదవ తరగతి ఫలితాల్లో పాఠశాలలో విద్యార్థిని మొదటి స్థానంలో నిలిచింది.

మంగళవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో మండల పరిధిలోని చింతపట్ల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన బండి కంటి ఉమామహేశ్వరి రాష్ట్ర స్థాయి క్రీడాకారిణి బండికంటి ఉమా మహేశ్వరి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిపిఏ 8.7 సాధించి మొదటి స్థానంలో నిలిచింది. ఉమామహేశ్వరి రెండుసార్లు రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడల్లో, 5 సార్లు జిల్లా స్థాయిలో పాల్గొని పతకాలు సాధించడం లో కీలక పాత్ర పోషించింది. అటల్లోను చదువుల్లోనూ చిన్నపాటి నుండి తమ కూతురు రాణిస్తుందని తల్లితండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. చదువుల్లోనూ క్రీడల్లోనూ అత్యద్భుత ప్రతిభను కనబరుస్తున్న ఉమామహేశ్వరిని భవిష్యత్తులో తగిన విధంగా ప్రోత్సహిస్తే చదువులోనూ క్రీడల్లోనూ అద్భుతాలు సాధిస్తుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. మొదటి స్థానం లో నిలిచిన ఉమామహేశ్వరిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభాదేవి, ఉపాద్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, మన ఊరు మన బడి స్థాపకులు మహ్మద్ సాబేర్ సంతోషం వ్యక్తం చేశారు.

# రాన్' లో సన్ రైజర్స్ హైదరాబాద్ క్రికెటర్ల సందడి

- అభిమానులతో ముచ్చట్లు
- స్టోర్లో షాపింగ్ చేసిన క్రికెటర్లు

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** సన్ రైజర్స్ హైదరాబాద్‌కు చెందిన స్టార్ క్రికెటర్లు కొండాపూర్‌లోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్‌లో ఉన్న ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ 'రాన్' లో మంగళవారం సందడి చేశారు.




సన్ రైజర్స్ హైదరాబాద్ రాన్ కు అధికారిక భాగస్వామి. స్టార్ క్రికెటర్లు హెన్రిచ్ క్లాసెన్, అబ్దుల్ సమద్, నితీష్ కుమార్ రెడ్డి, జయదేవ్ ఉనద్కత్, టీ నటరాజన్‌లు అభిమానులతో ఆత్మీయంగా మాట్లాడారు.అభిమానులు అడిగిన ప్రశ్నలకు ఎంతో ఉత్సాహంగా సమాధానాలు చెప్పారు. అనంతరం క్రికెటర్లు షాపింగ్ చేశారు. తమకు కావాల్సిన దుస్తులు తీసుకున్నారు.క్రికెటర్లు షాపింగ్ కు విచ్చేశారని తెలియడంతో క్రికెట్ అభిమానులతో ఆ ప్రాంతం సందడిగా మారింది. అభిమానులతో రాన్ కిక్కిరిసిపోయింది. తమ అభిమాన క్రికెటర్లను చూసి పులకించిపోయారు. సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. రాన్ లో లేటెస్ట్ కలెక్షన్లు స్టోర్ కు విచ్చేసిన వారిని ఎంతగానో ఆకర్షించాయి.


## డాక్యుమెంట్ పోయినది

MOMINA BEGUM W/O LATE SYED KAYYUM, H. NO:1-97,గ్రామము జపాల, మంచాల మండలం రంగారెడ్డి జిల్లా. జాపాల గ్రామంలోని సర్వేనెంబరు 93 లోని ప్లాట్ నెంబర్ : 1, చుట్టుకొలత 144 చదరపు గజాల ప్లాటు యొక్కడాకుమెంట్ నెంబర్ :409/2009. ఈ డాకుమెంట్ తో పాటు నేను జాపాల నుండి ఇబ్రహీంపట్నం వెళుతుండగా దారిలో ఎక్కడో పడిపోయినది. డాకుమెంట్ దొరికిన వారు ఈ క్రింది నెంబర్ కు తెలియజేయగలరు.

Cell:9959626328

# గ్రామాలలో జోరుగా సాగుతున్న బిజెపి ప్రచారం

లోకల్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించండి.

చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి అనంత్ రెడ్డి

**చేవెళ్ల ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి):** గ్రామాలలో జోరుగా బిజెపి నాయకులు ప్రచారం కొనసాగుతుంది. బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం చేవెళ్ల మండలం మల్లారెడ్డి గూడ కొటాల గూడెం, కందవాడ, నారాయణదాసుగూడ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ... స్థానిక నేత కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. దేశానికి మరోసారి మోడీని ప్రధానిగా చేద్దామని అందుకోసం తెలంగాణలో 10 నుంచి 12 ఎంపీలను గెలిపించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పరిపాలన చేతకావడం లేదని ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయడంలో విఫలం చెందిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఒక్క ఎంపీ సీటు కూడా గెలవదు అని అన్నారు. స్థానిక నేతగా ప్రజలందరికీ సుపరిచితుడైన ప్రజాసేవ చేస్తూ నిత్యం ప్రజలతో కలిసి ఉండే కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కృష్ణగౌడ్, కిచెన్న గారి వెంకటరెడ్డి, మల్గారి వైభవ్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్,శేఖర్



రెడ్డి, ఆల్లాడ శ్రీనివాస్ రెడ్డి,అభిలాష్ రెడ్డి, ప్రకాష్,అభిలాష్,జయసింహ రెడ్డి, కర్నకర్ రెడ్డి, బిజెపి బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో ఉన్నత చదువులకు సహకారం

– జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య

– ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినిలకు సన్మానం

యాచారం, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి): పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జెడ్పిహెచ్ఎస్ మాల్ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినిలను మంగళవారం జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య



సన్మానించి అభినందించారు. చిన్నోళ్ల గాయత్రి 9.8, గుడుగుంట్ల నందిని 8.8, చిన్నోళ్ల సంజన 8.0 జిపిఎ లను సాధించారు. జెడ్పిటిసి మాట్లాడుతూ.. ఉత్తమ ఫలితాలు నిరంతర కృషి పట్టుదల వల్లే సాధ్యమవుతాయని ఉత్తమ ఫలితాల సాధనలో గాయత్రి, నందిని, సంజన ఆదర్శంగా నిలుస్తారని భావిస్తున్నామన్నారు. భవిష్యత్తులో వారి ఉన్నత చదువులకి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిన్నోళ్ల యాదయ్య, యువ నాయకులు పోలె జంగయ్య, వినయ్, మధు, రవి తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

గొంటి కుమార్ చౌదరి యాదవ్ డిమాండ్

**హైదరాబాద్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కేంద్రంలో అధికారంలోకి వస్తే హైదరాబాద్ నగరాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా చేస్తాయని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా




ఖండిస్తున్నామని సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్ చౌదరి యాదవ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమిలేదని అన్నారు. పలు రాష్ట్రాలలో ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు, కార్పోరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తున్నాయన్నారు. చివరకు రైల్వేను కూడా ప్రైవేటు రంగంలోకి తీసుకువచ్చిందని ఆయన ధ్వజమెత్తారు. అదే విధంగా దేశ వ్యాప్తంగా 7 దశాబ్దాలకుపైగా కొనసాగుతున్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ రిజర్వేషన్లను ఎత్తివేసే ఆర్ఎస్ఎస్ ఏజెండాను అమలు చేసేందుకు బిజెపి కుట్రలు పన్నుతున్నదని ఆయన ఆరోపించారు. అందుకోసం ప్రజలు ఆలోచించి ఇండియా కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, సికింద్రాబాద్ లోక్సభ స్థానం నుంచి రెండు సార్లు గెలిచి ఏలాంటి అభివృద్ధి చేయలేదని, ప్రస్తుతం ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దానం నాగేందర్ ను గెలిపించడం కోసం తమ పార్టీ ఇంటింట ప్రచారం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బ్రహ్మయ్య, చిట్టిబాబు, లక్ష్మి, శంకర్ ఐలయ్య, సత్యనారాయణ, కుమారి పాల్గొన్నారు.

## తండ్రిని కాపాడబోయి బాలిక మృతి

ములుగు,ఏప్రిల్30: కండ్లముందే కన్నతండ్రి నదిలో మునిగిపోతున్న తండ్రిని కాపాడబోయి కూతురు మరణించింది. గుండెలను పిండివేసే ఈ విషాదకర సంఘటన ములుగుజిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..ములుగు జిల్లా మంగపేట మండలంలో కమలాపురానికి చెందిన నిఖిత సమీపంలోని గోదావరి నది వద్దకు తండ్రితో వెళ్లింది. అయితే తండ్రి సరదాగా స్నానం చేసేందుకు గోదావరిలో దిగాడు. లోతు ఎక్కువగా ఉండడంతో ఈతరాక మునిగిపోతుండగా ఒడ్డున ఉన్న కుమార్తె చేయి అందించి బయటకు లాగింది.
ఇదే క్రమంలో బండమీద నుంచి ఆమె కాలుజారి గోదావరిలో పడి మునిగి మృతి చెందింది. బాలిక మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. పూర్తి వివరాలు తెలియాల్సిఉంది.

## వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్యకు సన్మానం

**యాచారం, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన కాళ్ల జంగయ్యకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా కాళ్ల జంగయ్యను మంగళవారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బివన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ.. కాళ్ల జంగయ్య దివ్యాంగులకు చేస్తున్న సేవల్ని గుర్తించి రాష్ట్ర అధ్యక్షులుగా నియమించడం అభినందనీయమని భవిష్యత్తులో దివ్యాంగులకు మరిన్ని విస్తృతమైన సేవలందించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముక్తాల శివరాజ్, కుమ్మరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండాపురం పాండు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కొంగరి లింగం తదితరులు ఉన్నారు.



## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

యాచారం, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి): వేసవికాలంలో ఇతర గ్రామాల ప్రయాణికులకు, గ్రామస్తులకు చలివేంద్రాలు ఉపయుక్తంగా ఉంటాయని పంచాయతీ కార్యదర్శి అనిల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కురుమిద్దలో



మంగళవారం పంతం మధు యాదవ్ గ్రామంలోని బస్టాప్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి అనిల్ రెడ్డి, వైద్యులు విజయ్ కుమార్ ప్రారంభించారు. వేసవిలో రోజు రోజుకి ఎండలు తీవ్రమవుతుండడంతో ప్రయాణికుల దప్పిక తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటుతో ప్రయాణికులకు ఆసరాగా నిలవడం అభినందనీయమని అనిల్ రెడ్డి అన్నారు. ప్రయాణికుల సౌలభ్యం కోసం ప్రతిరోజు ఎప్పటికప్పుడు మంచినీటిని అందుబాటులో ఉంచుతామని పంతం మధు యాదవ్ అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో జియాగూడ విద్యార్థుల హవా

**హైదరాబాద్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** పదవ తరగతి వార్షిక పరీక్షల్లో జియాగూడలోని పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు చక్కటి ఫలితాలు సాధించి సత్తాచాటారు. జియాగూడ శ్లోక హైస్కూల్కు చెందిన కల్యాణ్కార్ శ్రద్ధ పదవ తరగతి ఫలితాల్లో 10/10 జీపీఏ గ్రేడ్ సాధించి స్కూల్ టాపర్గా నిలవడం విశేషం. ఇదే స్కూల్కు చెందిన ఎ.ప్రగతి 9.8 జిపిఏ, నిఖితానిర్వాన్ 9.8 జీపీఏ గ్రేడ్లు సాధించారు. ఈ సందర్భంగా శ్లోక స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వర్ మాట్లాడుతూ 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని ప్రకటించారు. జియాగూడలోని విద్యాశ్రీ



హైస్కూల్ కు చెందిన శ్రీనిధి 9.7 గ్రేడ్, జి.పల్లవి 97 గ్రేడ్లతో స్కూల్ టాపర్లుగా నిలిచారు. జియాగూడ లక్ష్మీనర్సింహ్మనగర్లోని విఘ్నేశ్వర హైస్కూల్లో 10వ తరగతిలో అత్యధిక ఉత్తీర్ణత శాతంతో పాటు ఓ విద్యార్థి 9.5 గ్రేడ్ సాధించడంతో ఆ స్కూల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను విఘ్నేశ్వర హైస్కూల్ కరస్పాండెంట్ బి.గాలయ్య, ప్రిన్సిపల్ జయశ్రీలు ప్రత్యేకంగా అభినందించారు.

## రానున్న ఎన్నికల్లో యాభైశాతం యువతకు ప్రాధాన్యత..

-స్థానిక సంస్థల ఎన్నికల్లో సమిష్టి నిర్ణయాలు

-సీనియర్లు యువకులకు అవకాశం ఇవ్వాలి

-వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**అందోల్, ఏప్రిల్30 (ప్రజాజ్యోతి):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు యాభై శాతం ప్రాధాన్యత ఉంటుందని పార్టీ కోసం కష్టపడిన యువతను అన్ని విధాలా ఆదుకుంటా అని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ యువతకు హామీ ఇచ్చారు. అందోల్ నియోజకవర్గ పరిధిలోని రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ సమావేశంలో దామోదర రాజనర్సింహ పాల్గొని



సురేష్ షెట్కార్ ని ఎంపిగా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు పెద్దపీట ఉంటుందని అన్నారు. సీనియర్లు విశాల హృదయంతో యువకులకు అవకాశం ఇవ్వాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల వేల గ్రామాల్లో సమిష్టి నిర్ణయాలు తీసుకొని పార్టీని గెలిపించుకొనే దిశగా అడుగులు వేయాలన్నారు. అన్ని చోట్లా మేమే ఉంటామనే దోరనిని సీనియర్లు విడిచిపెట్టి యువకులకు అవకాశం ఇవ్వాలని అన్నారు.
పార్టీ కోసం, నా గెలుపు కోసం గత అసెంబ్లీ ఎన్నికల్లో శ్రమించిన యువకులకు అన్ని విధాల ఆదుకునే ప్రయత్నం చేస్తా అన్నారు. ఉద్యోగాల కల్పన, లోన్ సదుపాయాలు, సబ్సిడీలు అందించడం వంటి కార్యక్రమాల ద్వారా యువతకు ఉపాధి కల్పించే దిశగా తన ప్రయాణం ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి యువతకు భరోసా కల్పించారు. గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న పనులు త్వరలో పూర్తి చేస్తాం అని అది తన బాధ్యత అని అభివృద్ధి విషయంలో ఎవరికీ ఏవిధమైన సంశయాలు అవసరం లేదని అన్నారు.